జనవాహిని

పాలస్తీనా -ఇజ్రాయెల్ పోరులో ఏ దేశం ఎటువైపు!

8లో

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -28 గురువారం 12-10-2023 పేజీలు -4. వెల రూ.2/-

కాంగ్రెస్, బీజేపీని నమ్మితే అధోగతే

- కరువు, దుర్భిక్షానికి ట్యాగ్‌లైన్ కాంగ్రెస్
- రాష్ట్రంలో బీజేపీకి ఒక్క సీటూ రాదు
- కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా దక్కదు
- జనగామలో పల్లాను ఆదరించాలి
- సిద్దిపేట, సిరిసిల్ల తరహాలో అభివృద్ధి
- 16న లక్ష మందితో కేసీఆర్ సభ
- జనగామ నియోజకవర్గ సమన్వయ సమావేశంలో హరీశ్

జనగామ, అక్టోబర్ 11 జనవాహిని ఒక్కోమెట్టు ఎక్కు తూ అన్నిరంగాల్లో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది. తపి ప్పోయి కాంగ్రెస్ చేతికి పాలన పోతే కైలాసంలో పెద్దపాము మింగి నట్టు అభివృద్ధి, సంక్షే మంలో రాష్ట్రం పాతాళంలో జారిపడుతుంది జాగ్రత్త' అని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు హెచ్చరించారు .బుధవారం టీఎస్ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణుల సమ న్వయ సమావేశంలో మం త్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు,

సత్యవతిరాథోడ్, జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జల్లి సిద్ధయ్య, మున్సిపల్, మార్కెట్ చైర్మన్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఒక్క చాన్స్ ఇవ్వండని అడుగుతున్న కాంగ్రెస్‌కు 11సార్లు అధికారమిచ్చినా చేయలేని పనులను సీఎం కేసీఆర్ పదేండ్లలోనే చేసి చూపించారని చెప్పారు.

బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఫిక్స్

- రాష్ట్రంలో ఏ మూల చూసినా ప్రజల ఎజెండా ఇదే
- సీఎం కేసీఆర్ వల్లే గిరిజనులకు రాజకీయ సాధికారత
- రిజర్వేషన్లు 6 నుంచి 10 శాతానికి పెంచిన ఘనత బీఆర్ఎస్‌దే
- కాంగ్రెస్ నేతలు ఏ మొహంతో ఓట్లడుగుతారు?
- పచ్చి అబద్ధాలు చెప్పిన అమిత్ షా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- బీ టీంగా ఉండాల్సిన ఖర్మ మాకు లేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 11 జనవాహిని 'నేను గత 15 రోజులుగా 33 నియోజకవర్గాల్లో పర్యటించాను. మందమర్రి నుంచి వనపర్తి దాకా.. సత్తుపల్లి నుంచి బాన్సువాడ దాకా రాష్ట్రంలో ఏమూల చూసినా కేసీఆరే మళ్లీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. తొమ్మిదిన్నరేం డ్లు ప్రభుత్వాన్ని నడిపిన బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయమని ప్రజలు ఫిక్స్ అయ్యారు' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే తారకరామారావు పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ నేత, రేవంత్‌రెడ్డి అనుంగు శిష్యుడు బిల్యా నాయక్ వందలా దిమంది అనుచరులతో బుధవారం మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలువురు ఇతర పార్టీల నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ మాట్లా డుతూ.. రాష్ట్రంలో మరోసారి కేసీఆర్ సీఎం అయితేనే తమ బతుకులు బాగుంటాయని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. తొమ్మిదిన్నరేండ్లు ప్రభుత్వాన్ని నడిపిన బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయమన్న ఎజెండా స్పష్టంగా కనిపిస్తున్నదని తెలిపారు.

గాజా స్ట్రిప్ పై ఇజ్రాయిల్ వైమానిక దాడులు

- 1500కి పైగా మృతి, వేలల్లో క్షతగాత్రులు
- అంధకారంలో గాజా పరిసర ప్రాంతాలు
- ఇజ్రాయిల్‌పై మూడు వైపుల నుంచి దాడి.. పోరాడుతున్న ఐడీఎఫ్

న్యూఢిల్లీ,అక్టోబర్11 జనవాహిని

ఇజ్రాయిల్‌పై హమాస్ ఉగ్రవాదుల దాడి మిడిల్ ఈస్ట్ లో మరోసారి టెన్షన్ వాతావరణం తీసుకువచ్చింది. హమాస్ దాడుల వల్ల ఇప్పటి వరకు 1200 మందికి పైగా ఇజ్రాయిలీ పౌరులు మరణించగా.. పలువురు బందీలుగా చేసుకుని గాజాకు తీసుకెళ్లింది హమాస్. ఈ నేపథ్యంలో ఇజ్రాయిల్ తీవ్ర ప్రతీకారేచ్ఛతో రగిలిపోతోంది. హమాస్‌ని పూర్తిగా నాశనం చేసేదాకా విశ్రమించేది లేదని తేల్చి చెప్పింది. గాజా స్ట్రిప్ పై ఇజ్రాయిల్ వైమానికి దాడులను చేస్తోంది. మరోవైపు ఈ దాడుల్లో గాజాలో కూడా 1500కి పైగా మంది మరణించారు. ఈ యుద్ధం కారణంగా ఇప్పటి వరకు మరణాల సంఖ్య 3000 వేలకు చేరింది. ఇదిలా ఉంటే ప్రస్తుతం గాజాలో ఉన్న ఏకైక విద్యుత్ కేంద్ర కూడా పనిచేయడం లేదని నివేదికలు తెలిపాయి. దీంతో గాజాలో అంధకారం అలుముకుంది. ఇప్పటికే ఆ ప్రాంతానికి నీరు, ఆహారం, ఇంధనం ఇలా ప్రతీ అవసరాన్ని ఇజ్రాయిల్ సైన్యం కట్ చేసింది. ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గల్లంట్ మాట్లాడుతూ, "విద్యుత్ ఉండదు, ఆహారం లేదు, ఇంధనం ఉండదు, ప్రతిదీ కట్ చేస్తామని" హెచ్చరించారు. అక్టోబర్ 7 హమాస్ దాడుల తర్వాత ఇజ్రాయిల్ గాజాలోని పలు ప్రాంతాలకు పూర్తిగా విద్యుత్‌ని నిలిపేసింది. తాజాగా పాలస్తీనా ఎన్‌క్లేవ్ లోని ఏకైక పవర్ స్టేషన్ పనిచేయడం ఆగిపోయింది.

ఇప్పటికే గాజాలోని హమాస్ ఉగ్రవాదులతో సంబంధం ఉన్న ఇస్లామిక్ యూనివర్సిటీని ఇజ్రాయిల్ వైమానికదళం ధ్వంసం చేసింది. హమాస్ ఉగ్రవాదులు ఉంటున్న ప్రతీ ఇంటిని పేల్చేస్తోంది. హమాస్ మిలిటరీ వింగ్ చీఫ్ మహ్మద్ డయిఫీ ఇంటిని కూడా టార్గెట్ చేసింది ఇజ్రాయిల్. ఈ దాడిలో డయిఫే కుటుంబానికి చెందిన పలువురు మరణించినట్లు హమాస్ ధృవీకరించింది.

దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి పథకాలు

- గ్రామీణ రోడ్ల అభివృద్ధికి పెద్దపీట
- మిషన్ భగీరథతో తీరిన మంచినీటి గోస
- రోడ్లు భనవాల శాఖమంత్రి వేములు ప్రశాంతరెడ్డి

నిజామాబాద్,అక్టోబర్11: జనవాహిని అంకురం గ్రామీ ణ రోడ్ల అభివృద్ధికి తెలంగాణ సర్కార్ పెద్ద పీట వేస్తున్నదని రాష్ట్ర రోడ్లు భనవాల శాఖమంత్రి వేములు ప్రశాంతరెడ్డి అన్నారు. రవాణా సౌకర్యాన్ని మెరుగు పర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం అత్యధిక నిధులతో రహదారులను నిర్మిస్తున్న దన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు మేలు జరుగు తున్న దన్నారు. దేశంలో ఎక్కడా లేనన్ని సంక్షేమ పథకాలు తెలం గాణలో అమలవు తున్నా య న్నారు. ప్రతి ఇంటికి రెండు నుంచి మూడు ప్రభుత్వ పథకాలు అందుతు న్నాయన్నారు. సీఎం కేసీఆర్ అసాధ్యాన్ని సైతం సుసాధ్యం చేస్తున్నారన్నారు. అందుకు నిలువెత్తు నిదర్శనం మిషన్ భగీరథ పథకమేనన్నారు. ఈ పథకం ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన నీరు అందిస్తూ తాగునీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం చూపార న్నారు. మరోసారి బీఆర్ఎస్ అధికా రంలోకి వస్తేనే మరింత మేలు జరుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని, బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలను సమానంగా తీసుకెళ్తున్నదని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ భగీరథ ప్రయత్నం చేసి అసాధ్యాన్ని.. సుసాధ్యం చేసిన అపర భగీరథుడని మంత్రి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వేసవి కాలం వస్తే గొంతు తడుపుకోవడానికి సైతం తీవ్ర ఇబ్బందులు పడేవారని చెప్పారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత దాహార్తిని తీర్చుకోవడానికి మహిళలు ఇబ్బందులు పడొద్దనే ఆలోచనతో సీఎం కేసీఆర్ భగీరథ ప్రయత్నం చేసి మిష న్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ మంచినీళ్లు సరఫరా చేయిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలకు ఎలాంటి సంక్షేమ ప థకాలు అవసరమో సీఎం కేసీఆర్ తెలుసుకుని వారి అవసరానికి అనుగుణంగా ప్రవేశ పెడుతున్నారని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే ఆదర్శమని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తేనే మేలు జరుగుతుందని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు.

తనను చాలా మిస్సవుతున్నా

ట్విటర్‌లో తన కొడుకుతో ఉన్న ఫొటోను షేర్ చేసిన మంత్రి కెటిఆర్

హైదరాబాద్,అక్టోబర్11జనవాహిని

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బిజీబిజీగా ఉన్న మంత్రి కేటీఆర్ అమెరికాకు వెళ్లిన తన కొడుకు హిమాన్నును గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు ట్విటర్‌లో హిమాన్నుతో జాగింగ్ చేస్తూ దిగిన పాత ఫొటో ఒకదాన్ని షేర్ చేశాడు. ఆ ఫొటోతో పాటు 'ఈ పిల్లగాడిని మిస్సవుతున్నా అనే క్యాప్షన్‌ను మంత్రి ఇచ్చారు. క్యాప్షన్ పక్కన లవ్ సింబల్‌ను జత చేశారు. కాగా, మంత్రి కేటీఆర్ గతంలో కూడా తన కుమారుడి గురించి ఓ ట్వీట్ చేసిన సంగతి తెలిసిందే. హిమాన్ను అమెరికాకు ఒంటరిగా వెళ్లడం లేదని, అతనితోపాటు తనలోని కొంత భాగాన్ని కూడా తీసుకెళు న్నాడని ఆ ఎమోషనల్ ట్వీట్‌లో మంత్రి పేర్కొన్నారు.

అవే ప్రశ్నలు.. తిప్పి తిప్పి మళ్లీ అడిగారు

- సుమారు 47 ప్రశ్నలు నాపై సంధించారు

సీఐడీ అధికారుల విచారణపై నారా లోకేశ్ వివరణ

అమరావతి,అక్టోబర్11జనవాహిని

అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు విచారణలో సీఐడీ అధికారులు నిన్నటి ప్రశ్నలనే అటు తిప్పి తిప్పి మళ్లీ మళ్లీ అడిగారని నారా లోకేశ్ వెల్లడించారు. గతంలో తాను మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన శాఖకు సంబంధించి పలు ప్రశ్నలు అడిగినట్లు చెప్పారు. ఆరు గంటల పాటు విచారించిన అధికారులు సుమారు 47 ప్రశ్నలు అడిగారని.. వాటిలో మూడు, నాలుగు మాత్రమే కొత్త ప్రశ్నలు ఉన్నాయన్నారు. దాదాపు ఆరున్నర గంటల పాటు సాగిన ఇవాళ్టి విచారణలో ఇంచుమించు 47 ప్రశ్నలు సీఐడీ సంధిస్తే, వాటిలో

మూడు, నాలుగు మాత్రమే కొత్త ప్రశ్నలు ఉన్నాయన్నారు. కేసుతో సంబంధం లేని తన తల్లి భువనేశ్వరి ఐటీ రిటర్న్‌లను సీఐడీ తన ముందు పెట్టి ప్రశ్నించడాన్ని లోకేశ్ తీవ్రంగా తప్పుబట్టారు.

పాలస్తీనా -ఇజ్రాయెల్ పోరులో ఏ దేశం ఎటువైపు!

గత కొన్నేళ్లుగా స్తబ్ధుగా ఉన్న పాలస్తీనా అంశం తాజా పరిణామాలతో మరోసారి అంతర్జాతీయ ప్రధాన అంశంగా తెరమీదకు వచ్చింది. లోలోపల రగులుతున్న ఇజ్రాయెల్–పాలస్తీనా వివాదాన్ని హమాస్ మరోసారి అగ్ని జ్వాలగా మార్చిసింది. దాడి...ప్రతిదాడులతో ఇప్పటికే వందల మంది చనిపోయారు. ఈ మంటలు ఎప్పటికి చల్లారుతాయో తెలియని పరిస్థితిలో వివిధ దేశాలు రెండు పక్షాలకు తమ మద్దతు ప్రకటిస్తున్నాయి. ఇప్పటివరకు హమాస్ దాడులను ఖండిస్తూ 84 దేశాలు తమకు అనుకూలంగా ప్రకటన చేసినట్లు ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ ప్రకటించింది.

ఇజ్రాయెల్‌కు మద్దతిస్తున్న దేశాలలో ప్రధానమైనది అమెరికా. దాడుల విషయం తెలియగానే అమెరికా స్పందించింది.దాడిని ఖండించిన ఆ దేశ అధ్యక్షుడు బైడెన్..ఇజ్రాయెల్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అంతేకాకుండా తమ దేశం నుంచి మందుగుండు సామగ్రి, సైనికులను పంపించేందుకూ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అధ్యక్షుడి ఆదేశాల మేరకు 2000 మంది సైనికులు ఇజ్రాయెల్‌కు చేరుకున్నారు. వీరితోపాటు ఫైటర్ జెట్ బృందం కూడా అక్కడికి వెళ్లింది. అవసరాన్ని బట్టి మరో 3000 మంది సైనికులను, యుద్ధనౌకలను కూడా పంపేందుకు అమెరికా సిద్ధంగా ఉంది. అమెరికా తానా అంటే బ్రిటన్ తందానా అనే బ్రిటన్ కూడా వెంటనే ఇజ్రాయెల్ కు మద్దతు పలికింది. ప్రధాని రిషి సునాక్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో మాట్లాడారు. మద్దతుగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఇజ్రాయెల్ అవసరాలను తీర్చేందుకు ముందుంటామని సునాక్ హామీ ఇచ్చారు.ఇక, పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ దాడిని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ఖండించారు. ఇజ్రాయెల్‌కు తమ పూర్తి సహకారం ఉంటుందని ప్రకటించారు. ఇజ్రాయిలీల రక్షణ, హక్కులను కాపాడేందుకు ఫ్రాన్స్ తన వంతు కృషి చేస్తుందని మేక్రాన్ వెల్లడించారు.

ఆస్ట్రేలియాకూడా ఇజ్రాయెల్‌కు అండగా నిలిచింది. ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో సంయమనం పాటించాలని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహును ఆస్ట్రేలియా కోరింది. గాజాలోని సాధారణ పౌరులను దృష్టిలో ఉంచుకోవాలని సూచించింది. అయితే, హింసకు పాల్పడిన హమాస్ చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకూడదని స్పష్టం చేస్తూ.. తన మద్దతు ఇజ్రాయెల్‌కే ఉంటుందని ఆస్ట్రేలియా ప్రధాని అంథోని అల్బనీస్ ప్రకటించారు హమాస్ మెరుపుదాడిని నార్వే తీవ్రంగా ఖండించింది. ఆస్ట్రియా, జర్మనీ, కెనడా, పోలండ్, స్పెయిన్, యూరోపియన్ యూనియన్ తదితర దేశాలు ఇజ్రాయెల్‌కు మద్దతు తెలిపాయి.హమాస్‌ను సమర్థిస్తున్న దేశాలు...మరోవైపు, హమాస్ దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. తన పూర్తి మద్దతును ఇజ్రాయెల్‌కు ప్రకటించింది. ఈ మేరకు నెతన్యాహుతో ప్రధాని మోడీ ఫోన్లో మాట్లాడారు. విపత్కర పరిస్థితుల్లో ఇజ్రాయెల్‌కు యావత్ భారతావని అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా భారత్ నిస్సందేహంగా ఖండిస్తుందని మోడీ స్పష్టం చేశారు. ఇజ్రాయెల్‌పై మెరుపుదాడికి దిగిన హమాస్‌ను కూడా కొన్ని దేశాలు వెనకేసుకొస్తున్నాయి. ఇజ్రాయెల్ ప్రతిదాడిని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ముఖ్యంగా ఇరాన్ ..హమాస్ చర్యను సమర్థించింది. ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య సత్సంబంధాలు అసలు లేవు. రెండింటి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి. అంతేకాకుండా పాలస్తీనా వాదాన్ని సమర్థిస్తున్న ఇరాన్... హమాస్‌కూ గట్టి మద్దతుదారు. ఇరాన్ అండదండలున్న హెజ్‌బొల్లా గ్రూప్ ప్రస్తుతం లెబనాన్ సరిహద్దు సమీపంలో ఇజ్రాయెల్‌తో పోరాడుతోంది. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీమ్ రైజీ పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్‌లు హమాస్, ఇస్లామిక్ జీహాద్ నేతలతో మాట్లాడారు. మెరుపుదాడి చేసినందుకు చాలా గర్వంగా ఉందని అన్నారు. దీన్నో గొప్ప విజయంగా ఆయన అభివర్ణించారు. అయితే, తాజాగా తాము హమాస్‌కు మద్దతు ఇవ్వడం లేదని ప్రకటించడం గమనార్హం.

దక్షిణాఫ్రికా: పాలస్తీనా సరిహద్దుల్లో భద్రత ఇజ్రాయెల్ ఆక్రమణలతో ముడిపడి ఉందని తాజా ఘటనతో స్పష్టమైనట్లు దక్షిణాఫ్రికా పేర్కొంది. అక్కడ అధికారంలో ఉన్న ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ హమాస్‌కు అనుకూలంగా ప్రకటన చేసింది.

యెమెన్: యెమెన్ పాలనను హస్తగతం చేసుకున్న హౌథి మిలిటెంట్ సంస్థ హమాస్‌కు మద్దతు పలికింది. ఈ సంస్థకు కూడా ఇరాన్ అండగా నిలుస్తుండటం గమనార్హం.

సౌదీ అరేబియా: తాజా పరిస్థితులపై సౌదీ అరేబియా ఆచితూచి అడుగులు వేస్తోంది. ఓవైపు పాలస్తీనా పోరాటానికి మద్దతు పలుకుతూనే, ఇంకోవైపు ఇజ్రాయెల్‌కు వ్యతిరేకం కాదని చెబుతోంది. దీనికి ఆ రెండు దేశాల మధ్య పట్టాలెక్కేందుకు సిద్ధంగా ఉన్న ఒప్పందమే కారణం. అయితే హమాస్ దాడి నేపథ్యంలో ఇజ్రాయెల్ ఈ ఒప్పందాన్ని తాత్కాలికంగా పక్కన పెట్టింది.

ఖతార్: 2012 నుంచి హమాస్ రాజకీయాలకు వేదికగా నిలుస్తున్న ఖతార్... ఇజ్రాయెల్‌పై దాడిని సమర్థించింది. పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ అనుచిత ప్రవర్తనే దీనికి కారణమని వ్యాఖ్యానించింది. పాకిస్థాన్, అఎ÷–గానిస్థాన్, లెబనాన్ దేశాలు కూడా హమాస్‌కు మద్దతు పలుకుతున్నాయి.

ప్రతి జీవిలోనూ పరమాత్మను చూడాలి

తిరుమల,అక్టోబర్11 ప్రతి జీవిలోనూ పరమాత్మను చూడాలి. మన భారతీయ సంస్కృతీ చెప్పేది ఇదే. ప్రతి రాయి, రప్ప, చెట్టు, పుట్ట... అన్నింటినీ దైవంగా భావించి కొలిచే సంస్కృతి మనది. దీనిలోని పరమార్థం– మన మనుగడకు అనునిత్యం ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్న ప్రకృతిని దైవస్వరూపంగా భావించడం. ప్రహ్లాదుడు దానవేంద్రుడైన తన తండ్రికి స్తంభంలో హరిని చూపించాడు. 'చదివించిరి నను గురువులు... చదివితి ధర్మార్థ ముఖ్య శాస్త్రంబులు జదివినవి గలవు పెక్కులు... చదువుల్లో మర్మమెల్ల జదివితి తండ్రీ...' అంటూ ప్రహ్లాదుడు పిన్న వయసులో విద్యల రహస్యం పరమాత్ముణ్ని గుర్తించడమేననే సత్యాన్ని బోధించి భగవత్ సాక్షాత్కారం పొందాడు. ఈ బాటలో పయనిస్తూ వివేకి అయిన మానవుడు కేవలం అన్నీ తెలుసుకున్న జ్ఞానిగానే మిగిలిపోకుండా పారమార్థిక చింతన పెంచుకుంటూ భగవద్విషయాలను ఊరికే విని లేదా చదివి వదిలేయకుండా ఆచరణలోకి తెచ్చిననాడు మాత్రమే జ్ఞాని కాగలడు. జ్ఞానాన్ని ఒక మార్గంగా మలచుకుని జ్ఞేత అయిననాడు పరమాత్ముడి సన్నిధి చేరడం సుగమ సాధ్యం.

చైనా ఎంబసీలోకి దూసుకెళ్లిన కారు

శాన్ ఫ్రాన్సిస్కో, అక్టోబర్ 11ః అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో గల చైనా రాయబార కార్యాలయంలోకి ఓ కారు దూసుకెళ్లింది. దీంతో ఓ పోలీసు జరిపిన కాల్పుల్లో గాయపడిన ఆ కారు డ్రైవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. మరోవైపు.. చైనా కాన్సులేట్ ఈ ఘటనను తీవ్రంగా ఖండించింది. కాన్సులేట్ భవనంపైకి కారు దూసుకువచ్చిందన్న సమాచారంతో అక్కడకు చేరుకున్న పోలీసులు ఆ ప్రాంతంలోని ప్రజలను ఖాళీ చేయాలంటూ సూచించారు. కాన్సులేట్ వీసా కార్యాలయంలోని లాబీలోకి చేరుకున్న పోలీసు అధికారులు కారులోని అనుమానితుడితో సంప్రదిం పులు మొదలుపెట్టారు. ఆపై ఓ అధికారికి, డ్రైవర్‌కు మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. తూటా గాయాల పాలైన నిందితుడిని కాపాడేందుకు చివరి వరకూ ప్రయత్నించినా ఆసుపత్రిలో అతను తుది శ్వాస విడిచాడని పోలీసు సార్జంట్ కత్రిన్ వింటర్స్ మీడియాకు తెలిపారు. 'అమెరికా దీనిని తీవ్రంగా పరిగణించి, దర్యాప్తు చేపట్టాలి. దౌత్య సిబ్బంది భద్రతకు సరైన చర్యలు తీసుకోవాలి' అని చైనా కాన్సులేట్ ఓ ప్రకటనను విడుదల చేసింది. చైనా విదేశాంగ అధికార ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ మంగళవారం ఇదే విషయాన్ని పునరుద్ఘాటించారు.

జొహన్నెస్‌బర్గ్‌లో వెలిసిన మహాత్ముని విగ్రహం

జోహన్నెస్‌బర్గ్, అక్టోబర్ 11ః మహాత్మా గాంధీ 8 అడుగుల విగ్రహాన్ని దక్షిణాఫ్రికాలోని జొహన్నెస్‌బర్గ్‌లో ఉన్న టాల్‌స్టాయ్ ఫార్మ్‌లో ఆదివారం ఆవిష్కరించారు. సుప్రసిద్ధ శిల్పి జలంధ ర్‌నాథ్ రాజారామ్ చన్నోలే తీర్చిదిద్దిన ఈ విగ్రహాన్ని భారత హై కమిషనర్ ప్రభాత్ కుమార్ ఆవిష్కరించారు. గాంధీజీ ఇక్కడ 1910–1914 మధ్య కాలంలో నివసించారు. దక్షిణాఫ్రికాలోని వివక్షపూరిత చట్టాలకు వ్యతిరేకంగా పోరాడేవారి కోసం కూరగాయలు వంటి ఆహార ఉత్పత్తులను ఈ ఫార్మ్‌లో పండించేవారు. ఈ భూమిని గాంధీజీ స్నేహితుడు హెర్మన్ క్లలెన్‌బచ్ విరాళంగా ఇచ్చారు.

బ్రిటన్‌లో భారత సంతతి యువకులకు ఖైదు

లండన్, అక్టోబర్ 11 ః ఓ మహిళను కిడ్నాప్ చేసిన కేసులో ముగ్గురు భారత సంతతి యువకులకు స్థానిక కోర్టు 30 ఏండ్ల జైలు శిక్ష విధించింది. అజయ్ దొప్పలపూడి (27), వాహర్ మంచాల (24), రానా యెల్లంబాయ్ (30)లను దోషులుగా తేల్చింది. 'ముందస్తు ప్రణాళికతో ఈ ముగ్గురు మహిళను కిడ్నాప్ చేశారు. లైంగికదాడికి పాల్పడాలన్నది వారి ప్రణాళిక' అని డిటెక్టివ్ కానిస్టేబుల్ జెమ్మా ఫాక్స్ చెప్పారు. గత ఏడాది జనవరి 16న తూర్పు ఇంగ్లండ్‌లో లీసెస్టర్ సిటీ సెంటర్ వద్ద నిందితుల కారును ట్యాక్సీగా భావించి బాధిత మహిళ వారితో ఆ వాహనంలో వెళ్లింది. ఆమె ఇంటివద్ద కారు ఆపకుండా.. నిర్మానుష్య ప్రాంతానికి బాధిత మహిళను తీసుకెళ్లటంతో, అనుమానం వచ్చి ఆమె అక్కడ్నుంచి తప్పించుకుంది.

మయాన్మార్ శరణార్థి శిబిరంపై సైన్యం దాడి

బ్యాంకాక్, అక్టోబర్ 11(ః మయాన్మార్‌లోని కాచిన్‌లో ఒక శరణార్థి శిబిరంపై సైన్యం వైమానిక దాడి జరిపింది. ఈ దాడిలో 13 మంది పిల్లలు సహా 32 మంది మరణించినట్టు మానవ హ క్కుల సంస్థ, స్థానిక మీడియా వెల్లడించింది. రెబల్ కాచిన్ ఇండిపెండెన్స్ ఆర్మీ బేస్ హెడ్‌క్వార్టర్స్ కు ఉత్తర ప్రాంతం లైజా పట్టణంలోని ముంగ్ లాయ్ హైకత్ నిర్వాసిత శిబిరంపై ఈ దాడి జరిగింది. ఈ దాడిలో 60 మంది గాయపడినట్టు కాచిన్‌కు చెందిన మానవ హక్కుల సంస్థ ప్రతినిధి చెప్పారు.

దేశ ప్రజల దృష్టిలో మరింత దిగజారిన ట్రూడో

న్యూఢిల్లీ, అక్టోబర్ 11 ఖలిస్థానీ తీవ్రవాది హత్య విషయంలో భారత్‌పై ఆరోపణలు చేసిన నేపథ్యంలో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో పాపులారిటీ ఆ దేశంలో దారుణంగా పడిపోయిం దని, ఆయన రేటింగ్ ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి దిగజారిందని ఎన్డీటీవీ సర్వేలో వెల్లడైంది. కెనడా ప్రధానిగా ట్రూడో పనితీరు, దేశంలో నెలకొన్న సమస్యలు, భారత్–కెనడా సంబంధాలు తదితర అంశాలపై క్లాస్టర్ కన్సల్టింగ్‌తో కలిసి ఎన్డీటీవీ 800 మంది కెనడా పౌరులతో సర్వే చేపట్టింది.÷ారత్‌లో కెనడా సంబంధాలు ముఖ్యమని 62 శాతం మంది అభిప్రాయపడగా, ట్రూడో ఆరోపణల తర్వాత రెండు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయని 65 శాతం మంది చెప్పారు. అదేవిధంగా దేశంలో జీవన వ్యయం, ద్రవ్యోల్బణం అధికంగా ఉన్నదని మెజార్టీ పౌరులు పేర్కొన్నారు. ప్రధానిగా ట్రూడో పనితీరుపై 54 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం.

భారత్‌పై 'హమాస్' తరహా దాడి బెధిరింపులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 11(ఆర్ఎన్ఏ)ః భారత్‌పై 'హమాస్' తరహా దాడి చేస్తామంటూ ఖలిస్థాన్ ఉగ్రవాది, సిక్స్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్‌జే) చీఫ్ గురుపత్వంత్ సింగ్ పన్నున్ బెదిరింపులకు దిగాడు. 'పంజాబ్‌పై భారత్ ఆక్రమణకు పాల్పడితే, తగిన విధంగా స్పందిస్తాం. హమాస్ తరహా దాడికి పాల్పడతాం' అంటూ ఆన్‌లైన్‌లో ఓ వీడియోను విడుదల చేశాడు. 'పాలస్తీనా–ఇజ్రాయెల్ సంక్షోభం నుంచి ప్రధాని మోడీ నేర్చుకోవాలి. పాలస్తీనా స్పందించినట్టుగా పంజాబ్ ప్రజలు కూడా రియాక్ట వుతారు. హింసకు సమాధానం ప్రతి హింస అవుతుంది' అని ముందస్తుగా రికార్డ్ చేసిన ఓ వీడియోలో భారత్‌కు హెచ్చరిక జారీచేశాడు. కెనడాలో హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్యకు ఎస్ఎఫ్‌జే ప్రతీకారం తీర్చుకుంటుందని పేర్కొన్నాడు.

నేషనల్ గేమ్స్ క్రీడా జ్యోతి ర్యాలీని ప్రారంభం

పనాజి, అక్టోబర్ 11 జాతీయ క్రీడల క్రీడా జ్యోతి ర్యాలీని గోవా సీఎం ప్రమోద్ సావంత్ ప్రారంభించారు. గోవా రాజధాని పనాజీలో ఈ కార్యక్రమం జరిగింది. దేశవ్యాప్తంగా ప్రజలకు 37వ జాతీయ క్రీడల గురించి తెలియబర్చడానికి ఈ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు సావంత్ చెప్పారు. ఈ క్రీడలు గోవా ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రీడలు మాత్రమే కావని, గోవా ప్రజలు, యువత నిర్వహిస్తున్న క్రీడలని ఆయన పేర్కొన్నారు. జాతీయ క్రీడలను వీక్షించేందుకు దేశ నలుమూలల నుంచి దాదాపు 2.5 లక్షల మంది తరలివస్తారని గోవా సీఎం అంచనా వేశారు. ఈ నేషనల్ గేమ్స్ ద్వారా గోవాలో స్పోర్ట్స్ టూరిజాన్ని మరింత అభివృద్ధి చేయాలనుకుంటున్నామని ఆయన తెలిపారు. కాగా, గోవాలో అక్టోబర్ 26 నుంచి నవంబర్ 9 వరకు 37వ జాతీయ క్రీడలు జరుగనున్నాయి.

భారత మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ దారుణహత్య

అనేక ఉగ్రదాడులకు మాస్టర్ మైండ్

ఇస్లామాబాద్: ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోన్న దేశంగా గుర్తింపు పొందిన పాకిస్తాన్‌లో అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. కరడుగట్టిన ఉగ్రవాది ఒకరు దారుణ హత్యకు గురయ్యాడు.గుర్తు తెలియని వ్యక్తులు అతణ్ని హతమార్చారు. పాకిస్తాన్ పంజాబ్ ప్రావిన్స్‌లోని సియాల్ కోట్‌లో ఈ ఘటన సంభవించింది.

ఆ ఉగ్రవాది పేరు షహీద్ లతీఫ్. భారత్ విడుదల చేసిన మోస్ట్ వాంటెండ్ టెర్రరిస్టుల జాబితాలో అతని పేరుంది. 2016 జనవరిలో పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడికి మాస్టర్ మైండ్ అతనే. ఆ ఘటనలో తొమ్మిదిమంది జవాన్లు అమరవీరులయ్యారు. అయిదు మంది ఉగ్రవాదులు హతం అయ్యారు.

జమ్మూ కాశ్మీర్‌లోనూ అనేక అసాంఘిక కార్యకలాపాల్లో అతని ప్రమేయం ఉంది. పోలీసులు, భద్రత సిబ్బంది, జవాన్లపై దాడులకు పాల్పడ్డాడు. వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం లతీఫ్‌ను మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టుగా గుర్తించింది. ఈ మేరకు జాతీయ దర్యాప్తు సంస్థ గతంలో ఓ ప్రకటన జారీ చేసింది.అవాంఛనీయ సంఘటన నిరోధక చట్టం కింద అతనిపై కేసులనూ నమోదు చేసింది ఎన్ఐఏ. అతణ్ని బంధించడానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రయత్నాలు సాగించింది. డ్రగ్స్ సరఫరా కేసులో 1994లో జమ్మూలో నార్కొటిక్స్ అండ్ టెర్రరిజం నిరోధక విభాగం లతీఫ్‌ను అరెస్ట్ చేసింది. ఈ కేసులో జైలు శిక్షను అనుభవించాడు. విడుదలైన తరువాత లతీఫ్ పాకిస్తాన్‌లో జిహాదీ ఆర్మీలో చేరినట్లు ఎన్ఐఏ నిర్ధారించింది అప్పట్లో.

1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసీ 814ను ఉగ్రవాదులు హైజాక్ చేసి, ఆఫ్ఘనిస్తాన్‌లోని కాందహార్‌కు తీసుకెళ్లిన ఉదంతం తెలిసింది. విమానం, ప్రయాణికులను విడిచిపెట్టడానికి ఉగ్రవాదులు డిమాండ్ చేసిన వారిలో షహీద్ లతీఫ్ ఒకడు.

ప్రస్తుతం సియాల్‌కోట్‌లో ఉంటోన్నాడు లతీఫ్. ఈ తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు అతణ్ని కాల్చి చంపారు. ఈ విషయాన్ని ఇండియాటుడే వెబ్‌సైట్ వెల్లడించింది. దీనిపై ఓ ప్రత్యేక కథనాన్ని ప్రచురించ చేసింది. షహీద్ లతీఫ్ హత్యోదంతాన్ని స్థానిక మీడియా నిర్ధారించింది. ఎవరు చంపారనేది ఇంకా తెలియరావట్లేదని తెలిపింది.

గాజా నగరం ఇపడో శిథిల చిత్రం!

జెరూసలేం,అక్టోబర్ 11 గత వారం హమాస్ మెరుపు దాడితో మొదలైన యుద్ధం ఐదవ రోజుకు చేరింది. హమాస్ ఆధీనంలోని గాజా నగరంపై ఇజ్రాయెల్ వైమానిక దాడులతో విరుచుకుపడింది. యుద్ధ విమానాలు బాంబులవర్షం కురిపించాయి. ఇరువైపులా ఇప్పటికే దాదాపు 1,800 మంది మరణించారు. ఇజ్రాయెల్‌లో 1,000 మందికిపైగా, గాజా, వెస్ట్‌బ్యాంకులో 800 మంది మరణించినట్లు సమాచారం. ఇక, హమాస్ పాలనలో ఉన్న గాజా స్ట్రిప్‌లోని 20.3 లక్షల జనాభా ఈ యుద్ధంతో చెల్లాచెదురైంది.. వీరంతా పాలస్తీనా జాతీయులు. వీరి పరిస్థితి ఇప్పుడు అగమ్యగోచరంగా మారింది. ప్రాణభయంతో సురక్షిత ప్రాంతాలకు తరలివెళు న్నారు. వారంతా చెల్లాచెదురవుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే 1,80,000 మందికిపైగా పాలస్తీనియన్లు ఐక్యరాజ్యసమితి శిబిరాలకు చేరుకున్నారు. అక్కడే తలదాచుకుంటున్నారు. బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. హమాస్ దుశ్చర్య తమకు ప్రాణసంకటంగా మారిందని గాజా స్ట్రిప్ పాలస్తీనియన్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాధితుల కోసం గాజా సిటీలోని పాఠశాలల్లో పదుల సంఖ్యలో తాత్కాలిక శిబిరాలను ఐక్యరాజ్యసమితి ఏర్పాటు చేసింది. మరోవైపు నగరంలో విద్యుత్, నీటి సరఫరా నిలిచిపోవడంతో జనం కష్టాలు వర్ణనాతీతంగా మారాయి.

ఆదివారం, సోమవారం జరిగిన దాడుల్లో ఆరు శిబిరాలు దెబ్బతిన్నాయి. ఇక్కడ ఎంతమంది చనిపోయారన్నది తెలియరాలేదు. పొరుగుదేశం ఈజిప్టుకు వలస వెళ్లేందుకు కొందరు బాధితులు ప్రయత్నిస్తున్నారు. ముందుగా పేర్లు రిజిస్టర్ చేసుకున్నవారికే ఈజిప్టు నుంచి అనుమతి లభిస్తోంది. మరోవైపు తమ లక్ష్యం హమాస్ మిలిటెంట్లు మాత్రమేనని, సామాన్య ప్రజలు కాదని ఇజ్రాయెల్ చెబుతోంది. ప్రజలకు నష్టం వాటిల్లకుండా ఆపరేషన్ కొనసాగిస్తున్నామని అంటోంది.

అఫ్ఘానిస్థాన్‌లో మరో భారీ భూకంపం

కాబూల్, అక్టోబర్ 11 ఇటీవల వరుస భూకంపాలతో దద్దరిల్లిన అఫ్ఘానిస్థాన్‌లో సహాయక చర్యలు కొనసాగు తుండగానే మరో భూకంపం సంభవిం చింది. బుధవారం తెల్లవారుజామున 6.11 గంటలకు 6.1 తీవ్రతతో భూమి కంపించింది. హెరాత్ నగరానికి 29 కిలో మీటర్ల దూరంలో భూకంప కేంద్రం నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. అయితే ఈ భూకంపం వల్ల జరిగిన ఆస్తి నష్టం, ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

– కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి అక్టోబర్ 10 జనవాహిని :– మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు.జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి మాట్లాడుతూ వచ్చే నెల 3వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని, 10 తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని,13వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుందని,15వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ అన్నారు. 30 వ తేదీన ఎన్నికల పోలింగ్ ఉంటుందని, డిసెంబర్ 3 వ తేదీన ఎన్నికల ఫలితాల లెక్కింపు జరుగుతుందని తెలిపారు.కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలంటే ఎవరూ ఆందోళన చెందవద్దని, నామినేషన్ల స్వీకరణకు 10 రోజుల ముందు వరకు ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిన పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. తుది ఓటరు జాబితాలో ఎవరిదైనా ఓటు హక్కు లేకపోతే సంబంధిత బూత్ లెవెల్ ఎలక్టోరోల్ ఏజెంట్ రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సి– విజిల్, 1950 నెంబర్, ఎన్జీఆర్ఎస్ కు వచ్చే ఫిర్యాదులకు సత్వర స్పందన అందిస్తామన్నారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల వద్ద సువిధ కేంద్రం ఉంటుందని, ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్ ద్వారా ఎన్నికల ప్రచారాలకు, ర్యాలీలకు, బహిరంగ సభలు, తదితర వాటి కోసం అనుమతి తీసుకోవచ్చని తెలిపారు. వీటి అనుమతి కోసం 48 గంటల ముందుగానే దరఖాస్తు చేసుకోవాలనే విషయాన్ని ప్రతీ ఒక్కరూ గమనించాలని సూచించారు.సంబంధిత రిటర్నింగ్ అధికారులు కూడా తమ స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో మీటింగ్ పెట్టాలని అన్నారు. ఎవరైనా ఓటర్లను ప్రభావితం చేసేవిధంగా, ప్రలోభపెట్టే విధంగా చేస్తే సీ విజిల్ అప్లికేషన్ లో కంప్లైంట్ ఇవ్వచ్చని,100 నిమిషాల్లో కంప్లైంట్ ను పరిశీలించి, వెరిఫై చేసి పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. ఫస్ట్ లెవెల్ చెకప్ కు ఉపయోగించిన ఈవీఎం మెషీన్ ల జాబితా, ఎన్నికల పరిశీలకుల సమక్షంలో ర్యాండమైజేషన్ అయ్యే ఈవీఎం ల జాబితా ప్రతినిధులకు సమర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ప్రశాంతంగా, పారదర్శకంగా ఎన్నికలు జరిపేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో ప్రజలను ప్రలోభపెట్టే విధంగా, ప్రభావితం చేసే విధంగా పోస్టులు పెట్టకూడదని, అలా చేస్తే సంబంధిత వ్యక్తులతో పాటు గ్రూప్ అడ్మిన్ లపై కూడా చర్యలు



తీసుకుంటామని పేర్కొన్నారు. యంత్రాంగం సోషల్ మీడియా మీద ప్రత్యేక నిఘా పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో తాత్కాలికంగా పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసుకుంటే ముందుగా అనుమతి తీసుకోవాలని అన్నారు.

ఏవైనా ఫిర్యాదులు ఉంటే ఆన్ లైన్ లో లేదా నేరుగా కార్యాలయంలో ఇవ్వవచ్చని తెలిపారు.కామారెడ్డి పట్టణంలోని ఈవీఎం కేంద్రం ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ చంద్రమోహన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సందర్శించారు. కేంద్రంలో ఉన్న ఈవీఎంలు, వీవీ ప్యాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

చెక్ పోస్టుల వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

– జిల్లాలో చెక్ పోస్టుల ఏర్పాటు

– జిల్లాలో చెక్ పోస్టుల ఏర్పాటురూ.50వేలకు మించి నగదు ఉంటే సీజ్:ఎస్పి కె సురేష్ కుమార్ ఐపిఎస్

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా జనవాహిని న్యూస్ బ్యూరో :– అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో జిల్లా పోలీసు శాఖ అలర్ట్ అయ్యింధి. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సరిహద్దుల్లో విస్తృత తనిఖీలు చేపట్టేలా చెక్ పోస్టులు ఏర్పాటుచేసింది. పొరుగు జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలను చెక్ పోస్టుల వద్ద తనిఖీ చేపడుతోంది. ఇందులో భాగంగా మంగళవారం నుంచి అన్ని చెక్ పోస్టుల్లో తనిఖీలు ప్రారంభించారు.ఎన్నికల నియమావళిపై అవగాహన ఉండాలి.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల అమలులో పోలీసుల పాత్ర కీలకమని ఎస్పీ కె సురేష్ కుమార్ ఐపిఎస్ అన్నారు.ఎన్నికల విధులకు సంబంధించి పోలీస్ సెక్టార్ అధికారులను నియమించామని

, పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని సూచిం చారు. ఒకటికి రెండుసార్లు విషయాలు తెలుసుకొని పకడ్బందీగా అమలు చేయాలని పేర్కొన్నారు.ఎన్నికల ప్రక్రియ దృష్ట్యా జిల్లా పోలీసు శాఖ వారి విధి విధానాలలో భాగంగా ఎక్కడైనా తనిఖీలు చేస్తున్న సమయం లో పోలీసు వారికి సహకరించాలని కోరారు.రూ.50వేలకు మించి నగదు ఉంటే ఆ డబ్బుకు సంబంధించిన పూర్తి ఆధారాలు చూపాలి. సరైనా ఆధారాలు చూపని యెడల ఆ డబ్బును సీజ్ చేయాలి.లైసెన్సు కలిగిన ఆయుధాలను (వ్యక్తిగత భద్రత మరియు స్పోర్ట్స్ అండ్ గేమ్స్) ఎన్నికల ప్రక్రియ లో భాగంగా జిల్లా సాయుధ కార్యాలయంలో డిపాజిట్ చేయవలెను. బ్యాంకు భద్రత కొరకై జారీ చేయబడిన ఆయుద్ధాలకు మినహాయింపు కలదు.ఎన్నికలకు సంబందించినటువంటి ప్రచారామీటింగ్స్,

ర్యాలీల కు అనుమతులు సంభందిత డిఎస్పి స్తాయి అధికారి నుండి తీసుకోవాలి.ముఖ్యంగా డబ్బు, మద్యం, గిఫ్టులు, గంజాయి వంటి ఇతర ప్రలోభాలకు గురి చేస్తే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.కుందుల సత్యనారాయణ ఆధ్వర్యంలో గాంధీ మార్గంలో దీక్ష, హింసను ప్రేరేపించకుండా శాంతియుతంగా జరుగుతున్న తెలుగుదేశం, జనసేన దీక్ష నిడదవోలు జనవాహిని ప్రతినిధి :– 28వ రోజు రిలే నిరాహార దీక్ష పాల్గొన్న నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళా మణులు మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్ట్ చేసి రిమాండ్ విధించడం పట్ల నిరసిస్తూ నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు కుందుల సత్యనారాయణ నాయకత్వంలో 28వ రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు.

ఏం చేస్తున్నారు?!

– మందకొడిగా జరిగితే ఎలా..

పనులు శరవేగంగా జరగాలి

– 24 గంటలూ పని జరగాలి..లేదంటే జనవరి ఫస్ట్ నాటికి కష్టమే..

– మోరంపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి కాంట్రాక్ట్ సంస్థ నిర్వాహకులపై ఎంపీ భరత్ అసహనం



రాజమండ్రి జనవాహిని ప్రతినిధి :– రాజమండ్రి, 'మీకెన్ని సార్లు చెప్పాలి..ఎందుకు పనుల్లో జాప్యం జరుగుతోంది.. ఇలాగైతే మనం అనుకున్న సమయానికి బ్రిడ్జి పూర్తవుతుందా'..అంటూ మోరంపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి కాంట్రాక్టు సంస్థ నిర్వాహకులపై రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. మంగళవారం నగరంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనుల పురోభివృద్ధిని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాస్ చంద్రబోస్ తో కలిసి ఎంపీ భరత్ పరిశీలించారు. సర్వీసు రోడ్లు ఇప్పటి వరకూ ఎందుకు పూర్తి చేయలేదని కాంట్రాక్టర్ ను ఎంపీ ప్రశ్నించారు. సర్వీసు రోడ్లు పూర్తి కాకుంటే ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని, దానివల్ల అనేక ఇబ్బందులు, ప్రమాదాలు చోటు చేసుకుంటాయని మొదట్నుంచీ చెబుతున్నా ఎందుకంత నిర్లక్ష్యమని ఎంపీ భరత్ తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. పనుల జాప్యంపై మొన్నటి వరకూ వర్షాలు వల్ల అన్నారు..మరి ఇప్పుడు కారణం దేనికి అంటూ అసహనాన్ని ఎంపీ భరత్ వ్యక్తం చేశారు. అలాగే గ్రావెల్, ఆర్ఈ ప్యానెల్, గెడ్డర్స్, డ్రెయినేజీ నిర్మాణ పనులు..ఇలా ఒకటొకటిగా పరిశీలిస్తూ.. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఎంపీ భరత్ ఆదేశించారు. ఏదేమైనా నాకు వచ్చే జనవరి ఫస్ట్ నాటికి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి తీరాలని సుస్పష్టంగా ఎంపీ భరత్ చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని పనులను శరవేగంగా చేపట్టాలని, అవసరమైతే డే అండ్ నైట్ షిఫ్ట్ ప్రకారం పనులు చేయమని ఎంపీ సూచించారు. అనంతరం ఎంపీ భరత్ మీడియాతో మాట్లాడుతూ రాజమండ్రి నగరంలోని మోరంపూడి జంక్షన్ రాష్ట్రంలోనే అతి పెద్దది..ప్రమాదకరమైనదిగా తయారైందన్నారు. విజయవాడ– విశాఖపట్నం నగరాలకు మధ్యలో జాతీయ రహదారిపై ఉన్న ఈ జంక్షన్ పై తరచూ ప్రమాదాలు, మరణాలు జరుగుతుండటం వల్ల ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఆవశ్యకతను వివరించి కేంద్ర ప్రభుత్వం నుంచి శాంక్షన్ చేయించామని వివరించారు. గతంలో టీడీపీ హయాంలో శాంక్షన్ కావడం, అప్పటి నాయకులు శ్రద్ధ చూపకపోవడం వల్ల కేన్సిల్ అయిందన్నారు. మళ్ళా దానిని శాంక్షన్ చేయించడానికి చాలా శ్రమించాల్సి వచ్చిందని తెలిపారు. మొత్తంపై మోరంపూడి జంక్షన్ ఎఫ్ఓబీ నిర్మాణ పనులు శరవేగంగానే జరుగుతున్నా యని.. మరో మూడు నెలల్లో నిర్మాణం పూర్తి కావాలనే లక్ష్యంతో పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగు సహాయ సహకారాలు అందజేస్తున్నామని

ఎంపీ భరత్ తెలిపారు. తమ మార్గాని ఎస్టేట్స్ గ్రౌండ్ ను ఖారా?నా పనుల నిమిత్తం ఫ్రీగా ఇచ్చామన్నారు. ప్రస్తుతం ఎఫ్ఓబీ నిర్మాణ పనుల వల్ల వాహనదారులకు, నగర ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉంటోందని..కానీ తప్పడం లేదన్నారు. నగర వాసులంతా సమిష్టిగా సహకరించడం సంతోషమన్నారు. ఎఫ్ఓబీకి సంబంధించి మేజర్ పనులు పూర్తయ్యాయని ఎంపీ భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి అర్బన్ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, నగర వైసీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, మార్గాని సురేష్, మార్తి లక్ష్మి, చిర్రా రాజు, బొప్పన సుబ్బారావు, మజ్జి అప్పారావు, అన్నపూర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో మహిళలు గైనకాలజిస్ట్ ల సేవలను సద్వినియోగం చేసుకోండి

చంటి పిల్లలకు ప్రత్యేక వైద్య సేవలు.... - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్..

భీమవరం జనవాహిని ప్రతినిధి :– భీమవరం,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని, ముఖ్యంగా మహిళలు గైనకాలజిస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కోరారు. భీమవరం మండలం లోసరి గ్రామంలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ వైద్య శిబిరంలో అన్ని విభాగాలకు సంబంధించిన డాక్టర్లను అందుబాటులో ఉంచడం జరిగిందని, చంటి పిల్లలకు సైతం ప్రత్యేక వైద్య సేవలు అందించే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. గ్రామాలలో నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరాలలో కార్పొరేట్ ఆసుపత్రిలకు సంబంధించిన ప్రముఖ వైద్యులు కూడా పాల్గొని ప్రజలకు సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఏదైనా చిన్న పాటి అనారోగ్యం సంభవిస్తే ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ వైద్య సేవలను పొందాలని, ఉచితంగా మందులు కూడా ఇస్తారని, అవసరం అనుకుంటే వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ఉన్న కార్పొరేట్ ఆసుపత్రులకు స్వయంగా తీసుకెళ్లి వైద్య సేవలను ఉచితంగా అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు వైద్య సేవలను అందించడంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రెండు అడుగులు ముందుకేస్తే, నేడు ఆయన తనయుడు, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పది అడుగుల ముందుకేసి ప్రజలకు వైద్యాన్ని మరింతగా చేరువ చేశారని అన్నారు.

రాజమహేంద్రవరంలో అంతర్జాతీయ తెలుగు మహాసభలు"

జనవాహిని, ఏపీ బ్యూరో : ఆంధ్ర సారస్వత పరిషత్,చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ రాజరాజ నరేంద్రుల వారి పట్టాభిషేక సహస్రాబ్ది ఉత్సవాల నీరాజనం గా 2వ అంతర్జాతీయ తెలుగు మహా సభలు –2024, జనవరి 5 6,7 తేదీలు 2024 ఉదయం 8.30 నుండి మూడు రోజుల పాటు గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యాలయ ప్రాంగణంరాజమహేంద్రవరం. అంధ్ర ప్రదేశ్ లో నిర్వహించనున్నట్లు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ ,చైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు చైతన్యరాజులు, పరిషత్ కార్యదర్శి రెడ్డప్ప ధవేజీ పాత్రికేయ సమావేశంలో తెలిపారు.తెలుగు భాషా వికాసం కోసం, అంధ్రమేవ జయతే ! అన్న నినాదంతో తెలుగు భాషలోని షుమారు 25 సాహితీ ప్రక్రియలపై ప్రముఖులతో సదస్సులు, సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలాది మంది విద్యార్థులు తెలుగు సంస్కృతి , భారతీయతల పై సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు , జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు, పీఠాధిపతులు , చలనచిత్ర ప్రముఖులు అతిథులుగా రానున్నారని తెలిపారు.ప్రాంగణంలో ఒక ప్రధాన వేదిక, రెండు ఉప వేదికలు, గ్రంధాల, ఆయుర్వేద, చిరు ధాన్యాలు, కొండపల్లి, లేపాక్షి, ఏటికొప్పాక కళలు , తెలుగు వైభవం చిత్ర ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సంప్రదాయ కళల తో పాటు సంచార జాతుల కళా ప్రదర్శనలకు కూడా పెద్ద పీట వేస్తామని తెలిపారు. సుమారు 50 దేశాల నుండి ప్రతినిధులు హాజరు అయ్యే అవకాశం ఉందని, రాష్ట్రేతర తెలుగు సంఘాల వారిని కూడా ఆహ్వానిస్తున్నామని తెలిపారు.ప్రవేశ రుసుము లేకుండా మహా సభల సాంస్కృతిక, సాహితీ వేదికల నిర్వహణ జరుగుతుందని తెలిపారు.శ్రీ రాజరాజ నరేంద్రుల వారి పట్టాభిషేక సహస్రాబ్ది సందర్భంగా తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలతో వేయి కవితలతో ,వేయి మంది కవులతో సహస్ర కవితా నీరాజనం ఇవ్వనున్నామని నిర్వాహకులు తెలిపారు. సదస్సులు, కవి సమ్మేళనాలతో కలిపి పాల్గొనేవారు 3000 మంది , సాంస్కృతిక కార్యక్రమాలు 15 వేల మంది వీక్షించే సదుపాయం ఏర్పాట్లు చేస్తున్నట్లు

తెలిపారు.కేశిరాజు రామప్రసాద్, శర్మ లు ముఖ్య సమన్వయ కర్తలుగా ఉంటారని తెలిపారు.త్వరలో తెలుగు మహా సభలు 2024 వెబ్సైట్ కూడా ప్రారంభం అవుతుందని తెలిపారు.ఈ పాత్రికేయ సమావేశంలో పరిషత్ ఉపాధ్యక్షులు మేడికొండ శ్రీనివాస్, డా.కడిమిళ్ళ వరప్రసాద్ సహస్రావధాని, కోశాధికారి రాయప్రోలు భగవాన్, సంయుక్త కార్యదర్శులు పొన్నపల్లి రామారావు, మంతెన రామకుమార్ , సలహాదారులు బాబూశ్రీ, అద్దాల వాసుదేవరావు, జాతీయ సమన్వయ కర్త డా. ఎస్.ఆర్ .ఎస్ కొల్లూరి లు పాల్గొన్నారు.

బిజేపీ ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి త్వరలో బిఆర్ఎస్ చేరిక

హైదరాబాద్ మంథని జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :– మంథని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా 2018లో పోటీచేసిన రేండ్ల సనత్ త్వరలో బీఆర్ఎస్ లో చేరనున్నారు. బుధవారం హైదరాబాద్ లో రేండ్ల సనత్ తన నివాసానికి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ – శైలజ దంపతులను ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. మంథనిలో బహుజనులకు అండగా ఉండి వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న పుట్ట మధూకర్ కు అండగా నిలవడానికి తాను బీఆర్ఎస్ లో చేరనున్నట్లు రేండ్ల సనత్ తెలిపారు. మంథనిలో బహుజన వాదం బలంగా నాటుకుపోగా రేండ్ల సనత్ లాంటి ఎమ్మెల్యే గా పోటీ చేసిన నాయకుడు, టీడీపీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసిన కర్రు నాగయ్య, కమాన్ పూర్ మాజీ జడ్పీటీసి ఎల్లె రామ్మూర్తి లాంటి నాయకులు పుట్ట మదన్నకు అండగా నిలవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లంతా ఒక్కతాటిపై నిలిచి పుట్ట మదన్నను భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి ఏకమయ్యారు.రేండ్ల సనత్ త్వరలో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆరెస్ లో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నారు.

అబ్బురపరిచిన పోలీస్ జాగిలాల సాహస విన్యాసాలు

పాసింగ్ అవుట్ పరేడ్ లో డాగ్ స్క్వాడ్(కెనైన్) తో నిర్వహించిన డెమో ప్రదర్శనను తిలకించిన మంత్రి డాక్టర్ తానేటి వనిత

విజయవాడ జనవాహిని ప్రతినిధి :- 8 నెలల ప్రత్యేక శిక్షణ పూర్తిచేసుకున్న 21వ బ్యాచ్ కి చెందిన 5 రకాల జాతుల 35 జాగిలాలు, 54 మంది డాగ్ హ్యాండ్లర్స్ ను ప్రత్యేకంగా అభినందించిన మంత్రి మామూలు జాగిలాన్ని పోలీసు జాగిలంగా తీర్చిదిద్ది సమాజ సేవకు అంకితం చేసిన పోలీసు అధికారుల కృషి అభినందనీయం నేర పరిశోధనకు, నియంత్రణకు, తీవ్రవాద చర్యలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అవసరమైన శిక్షణ జాగిలాలకు ఇవ్వడం సంతోషకరం జాగిలాల సేవలను సమర్థవంతంగా వినియోగించుకొని రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి.రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న నేరాలకు అనుగుణంగా నేర పరిశోధనకు, నియంత్రణకు, తీవ్రవాద చర్యలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి, ప్రముఖుల భద్రతా చర్యలకు అవసరమైన శిక్షణ జాగిలాలకు ఇవ్వడం సంతోషకరమని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత పేర్కొన్నారు. మంగళవారం ఉదయం మంగళగిరి 6వ బెటాలియన్ ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ లోని కెనైన్ ట్రైనింగ్ సెంటర్ లో 8 నెలల ప్రత్యేక శిక్షణ పూర్తిచేసుకున్న పాసింగ్ అవుట్ పరేడ్ లో 21వ బ్యాచ్ కి చెందిన డాగ్ స్క్వాడ్(కెనైన్) తో నిర్వహించిన డెమో ప్రదర్శనను ముఖ్య అతిథిగా హాజరైన హోం మంత్రి తిలకించారు. జెర్మన్ షెఫర్డ్ ఇంగ్లీష్ కాకర్ స్పానియల్, గోల్డెన్ రిట్రైవర్, లాబ్రాడర్, బెల్జియన్ మెలినాయిస్ వంటి 5 జాతులకు చెందిన జాగిలాల విన్యాసాల ప్రదర్శనను, పోలీసుల ఔట్ పరేడ్ మార్చ్ ఫాస్ట్ ను మంత్రి ఆసక్తిగా చూశారు. అత్యంత శ్రమకోర్చి ఒక మామూలు జాగిలాన్ని పోలీసు జాగిలంగా తీర్చిదిద్ది సమాజ సేవకు వాటిని అంకితం చేసిన పోలీసు అధికారుల కృషిని మంత్రి కొనియాడారు. రాష్ట్ర విభజనానంతరం ప్రతికూల పరిస్థితుల మధ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలీసు జాగిలాలకు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి రాష్ట్ర పోలీసు వ్యవస్థ అవసరాలకు అనుగుణంగా జాగిలాలకు శిక్షణ ఇచ్చి, విధులకు సన్నద్ధం చేస్తున్న సంబంధిత అధికారులను మంత్రి బహుమతులు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. జాగిలాల సేవలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 2005 బ్యాచ్ కు చెందిన నంద్యాల జిల్లాకు చెందిన ఏ. స్వాములు ఆధ్వర్యంలో 23.01.2023న శిక్షణ ప్రారంభమై నేటితో 8 నెలల కాలంలో మూడు దశల్లో శిక్షణ పూర్తి చేసుకున్న 21వ బ్యాచ్ కు చెందిన 35 జాగిలాలు, 54 మంది డాగ్ హ్యాండ్లర్స్ ను మంత్రి ప్రత్యేకంగా హృదయపూర్వకంగా అభినందించారు.పోలీస్ శాఖలో అనేక విభాగాలతో పాటు డాగ్ స్క్వాడ్ (కెనైన్) పాత్ర అత్యంత కీలకమైనదని మంత్రి తానేటి వనిత అన్నారు. నేర విచారణలో, నేరస్తుల జాడ పసిగట్టే ప్రక్రియలో, మత్తు, పేలుడు పదార్థాలను గుర్తించడంలో, శాంతి భద్రతల పరిరక్షణలో జాగిలాల పాత్ర ప్రశంసనీయమన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థకు నేర పరిశోధనకు, నేర నియంత్రణకు, ప్రముఖ వ్యక్తుల వ్యక్తిగత భద్రత విధుల్లో, కొత్తగా ఏర్పాటు అయిన జిల్లాల అవసరాలకు అనుగుణంగా మరిన్ని జాగిలాలకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. జిల్లాల విభజన అనంతరం ప్రతి జిల్లాలో డాగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేయాల్సిన అవసరం పెరిగిందన్నారు. తదనుగుణంగా ట్రైనింగ్ సెంటర్లను అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఇందుకుగాను అన్ని సదుపాయాలతో కూడిన పూర్తిస్థాయి శిక్షణ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని మంత్రి వెల్లడించారు.ప్రత్యేకించి 21వ బ్యాచ్ లో రాష్ట్ర పోలీసు వ్యవస్థలోని స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో అవసరాలకు అనుగుణంగా తొలిసారిగా 7 జాగిలాలకు నార్కోటిక్ విభాగంలో శిక్షణ ఇచ్చామన్నారు. అంతేగాక తొలిసారిగా 10 జాగిలాలకు ప్రమాదకరమైన నార్కోటిక్ పదార్థాలను గుర్తించడంలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా అసాల్ట్ డాగ్స్, రెడ్ సాండల్ డిటెక్షన్ డాగ్స్ కు శిక్షణ ఇచ్చిన ఘనత కెనైన్ ట్రైనింగ్ సెంటర్, ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ కు దక్కుతుందన్నారు. ఇప్పటికే శిక్షణ పొందిన 154 జాగిలాలు పోలీసు కేంద్రాల్లో, ఆక్టోపస్, గ్రేహౌండ్స్ లలో, నేర పరిశోధనల్లో, వీవీఐపీ భద్రతా విధుల్లో, టీటీడీ బ్రహ్మోత్సవాలు, దేవీ నవరాత్రుల ఉత్సవాలు, రాష్ట్రపతి, ప్రధాని, గవర్నర్ వంటి ప్రముఖులు రాష్ట్ర పర్యటనకు వచ్చిన సమయంలో సమర్థవంతంగా విధులు నిర్వహించాయన్నారు.

కల్తీ మద్యం మాకొద్దు. సీఎం గా నువ్వొద్దు

అని నిరసన వ్యక్తం తెలిపిన కుందుల సత్యనారాయణ

నిడదవోలు జనవాహిని ప్రతినిధి :- కల్తీ మద్యం మాకొద్దు. సీఎం గా నువ్వొద్దు నిడదవోలులో తెలుగుదేశం పార్టీ నాయకులు కుందుల సత్యనారాయణ ఆధ్వర్యంలో 28 వ రోజు జరుగుతున్న సామూహిక నిరాహార దీక్షలో భాగంగా జగన్ ప్రభుత్వం అమ్ముతున్న కల్తీ మద్యం సీసాలతో మహిళలు వినూత్న నిరసన తెలియచేసారు జగన్ ప్రభుత్వం అమ్ముతున్న కల్తీ మద్యం బ్రాండ్ లతో తమ భర్తల ఆరోగ్యం చెడిపోతుందని.కల్తీ మద్యం మాకొద్దు.. నువ్వుకూడా మాకొద్దు జగన్ అంటూ నినాదాలు చేస్తూ.ఆ కల్తీ మద్యం తోనే జగన్ ఫోటో కి మధ్యాభిషేకం చేశారు.రూ.25.00 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన సచివాలయం-1 భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడునిడదవోలు జనవాహిని ప్రతినిధి :- నిడదవోలు మండలం తాడిమల్ల గ్రామంలో రూ.25.00 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన సచివాలయం-1 భవనాన్ని ప్రారంభిస్తున్న నిడదవోలు నియోజకవర్గ శాసనసభ్యులు జి.శ్రీనివాస్ నాయుడు నిడదవోలు మండలం తాడిమల్ల గ్రామంలో రూ.21.80 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని-1 ప్రారంభిస్తున్న నిడదవోలు నియోజకవర్గ శాసనసభ్యులు జి.శ్రీనివాస్ నాయుడు ఎమ్మెల్యే తో పాటు గ్రామ సర్పంచ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నిడదవోలు మండలం ఎంపిపి, జెడ్పీటీసీ, నిడదవోలు మండల అధ్యక్షులు, మండల జే సి ఎస్ ఇంచార్జ్, నిడదవోలు మండల వైస్ ఎంపీపీలు, నిడదవోలు మండలం ఎక్స్.ఎంపిపి, గ్రామ ఎంపిటిసి, గ్రామ సొసైటి అధ్యక్షులు, గ్రామ వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు, నిడదవోలు మండలం గ్రామాల సర్పంచులు, సొసైటీ అధ్యక్షులు, ఎంపీటీసీలు మరియు సచివాలయం కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది, మండల, వ్యవసాయ అధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు, ఏ ఎన్ ఎం లు, గృహసారాదులు, వాలంటీర్స్, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు

నిడదవోలు జనవాహిని ప్రతినిధి :- నిడదవోలు మండలం తాడిమల్ల గ్రామంలో రూ.40.00 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన సచివాలయం-2 భవనాన్ని ప్రారంభించిన నిడదవోలు నియోజకవర్గ శాసనసభ్యులు జి. శ్రీనివాస్ నాయుడు నిడదవోలు తాడిమల్ల గ్రామంలో రూ.20.80 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ప్రారంభించిన నిడదవోలు నియోజకవర్గ శాసనసభ్యులు జి.శ్రీనివాస్ నాయుడు నిడదవోలు మండలం తాడిమల్ల గ్రామంలో రూ.21.80 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని-2 ప్రారంభించిన నిడదవోలు నియోజకవర్గ శాసనసభ్యులు

జి.శ్రీనివాస్ నాయుడు ఎమ్మెల్యే తో పాటు గ్రామ సర్పంచ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నిడదవోలు మండలం ఎంపిపి, జెడ్పీటీసీ, నిడదవోలు మండల అధ్యక్షులు, మండల జెఎసిఎస్ ఇంచార్జ్, నిడదవోలు మండల వైస్ ఎంపీపీలు, నిడదవోలు మండలం ఎక్స్.ఎంపిపి, గ్రామ ఎంపిటిసి, గ్రామ సొసైటి అధ్యక్షులు, గ్రామ వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు, నిడదవోలు మండలం గ్రామాల సర్పంచులు, సొసైటీ అధ్యక్షులు, ఎంపీటీసీలు మరియు సచివాలయం కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది, మండల, వ్యవసాయ అధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు, ఏఎన్ఎం లు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలో అన్నీ స్కామ్లే!

- దొరికినంతా బొక్కేసి..బుకాయింపులా?
- పిరికి లోకేష్..ఢిల్లీ వెళ్ళి దాంకున్నాడు..
- జాతీయ మీడియా వద్ద..లేనిపోని మాటలు
- రాజమండ్రి మీడియాతో ఎంపీ భరత్

రాజమండ్రి, అక్టోబరు 10 జనవాహిని ప్రతినిధి :- గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయకత్వంలో ఒకటీ రెండూ స్కామ్లు కాదని..భారీ అవినీతి బాగోతాలు చాలా జరిగాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ వెల్లడించారు. మంగళవారం ఆయన నగరంలోని మోరంపూడి ఎఫ్ఓబీ పనుల పురోగతిని పరిశీలించడానికి వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా లోకేష్ వ్యాఖ్యలను ఎంపీ భరత్ దృష్టికి ఓ మీడియా ప్రతినిధి తీసుకురాగా.. తిన్నంత తిని..అంత కాదు అంటే ఎలా అని ప్రశ్నించారు. స్కిల్ డెవలప్మెంట్ పేరుతో ఎంత తిన్నారో, ఎలా కక్కించాలో సీఐడీ చూసుకుంటుందని, మొత్తంపై మింగామని అంగీకరించినట్టే కదా అన్నారు. మొదట రూ.3వేల కోట్లు, ఆ తరువాత రూ.370కోట్లు, ఇప్పుడు రూ.27 కోట్లు అంటున్నారని లోకేష్ మీడియాతో అనడం పట్ల ఎంపీ భరత్ స్పందించారు.స్కామ్ జరిగింది..చంద్రబాబు జైలులో ఉన్నాడు..మరి నువ్వెందుకు భయపడి ఢిల్లీ పారిపోయావు లోకేష్ అని ఎంపీ ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో భారీ స్కాంలు చాలానే జరిగాయని, వాటన్నిటికీ చంద్రబాబు, లోకేష్ సమాధానాలు చెప్పాల్సి వస్తుందని అన్నారు. ముందు మీ నాయన స్కిల్ డెవలప్మెంట్ పేరుతో ఎంత ఖర్చు చేశారు, ఎంత దిగమింగారో తెలియాలన్నారు. సీఐడీ కూడా అదే అడుగుతోందన్నారు. 50-60 కోట్లు సీమెన్స్ సంస్థకు పంపి మిగిలిన రూ.270 కోట్లు డిజైన్ టెక్ కు పంపారు..అక్కడ నుంచి హవాలా పద్ధతిలో మీ ఇంటికి సూట్ కేసులతో డబ్బులు చేరాయనేది స్పష్టమని..ఇది స్కామ్ కాకపోతే మరేంటో లోకేష్ చెప్పాలని ఎంపీ భరత్ డిమాండు చేశారు. పైపెచ్చు నేషనల్ మీడియాతో లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రాలోనే కాదు..గుజరాత్ లోనూ జరిగిందని సన్నాయి నొక్కులు దేనికని ఎంపీ ప్రశ్నించారు. ఇది కాకుండా ఇన్నర్ రింగ్ రోడ్, అమరావతి భూముల స్కామ్.. ఇంకా చాలానే చంద్రబాబు చేశాడని..వాటన్నిటిపై సమగ్ర దర్యాప్తు చేయాల్సి ఉందన్నారు. మేము ఎప్పటినుంచో ఇన్సైడర్ ట్రేడింగ్ జరిగిందని చెబుతూనే ఉన్నామని, అమరావతిలో ఎస్సీల అస్సైన్డ్ ల్యాండ్స్ కారు చౌకగా లాక్కుని..బడాబాబుల చేతుల్లోకి వెళ్ళాయని ఇదో పెద్ద స్కామ్ అన్నారు. ఆధారాలతో దొరికాక..కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే అరెస్టు చేశారంటూ లోకేష్, టీడీపీ నేతలు ప్రజల సానుభూతి కోసం ప్రాకులాడుతున్నారని అన్నారు. ఎన్ని పిల్లి మొగ్గలు వేసినా ప్రజలు చంద్రబాబు, లోకేష్ ను నమ్మే పరిస్థితుల్లో లేరని ఎంపీ భరత్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాస్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

మేముసైతం బాబుకోసం

చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు, ముఖ్యమంత్రి

సైకో వైఖరి కి నిరసన వ్యక్తం తెలిపిన మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లిశేషారావు

నిడదవోలు జనవాహిని ప్రతినిధి :- మేముసైతం బాబుకోసం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు, ముఖ్యమంత్రి సైకో వైఖరి కి నిరసనగా 29 వరోజు అయిన ఈ రోజు అనగా ది 10-10-2023 మంగళవారం నిడదవోలు పట్టణం లో నియోజకవర్గ ఇంఛార్జి బూరుగుపల్లిశేషారావు మరియు పార్టీనాయకులు కార్యకర్తలు ముందుగా సెయింట్ ఆంబ్రోస్ చర్చి కి వెళ్ళి ప్రత్యేక ప్రార్థనలు జరిపి అనంతరం వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు అభిషేకాలు నిర్వహించి తదుపరి పెద్ద మశీదు కి వెళ్ళి మత పెద్దలతో సామూహిక నమాజు చేసిన తర్వాత ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిడదవోలు నియోజకవర్గం నిడదవోలు పట్టణం లో గల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిరాహారదీక్ష చేపట్టిన నిడదవోలు తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ బూరుగుపల్లి శేషా రావు మరియు ఆయనతో పాటు మద్దతుగా నిడదవోలు పట్టణ పార్టీ కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ నిడదవోలు నియోజకవర్గం ఐటీడీపీ అధ్యక్షులు అబ్బిశెట్టి సత్తిరాజు నియోజవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు నల్లూరి పుష్పావతి వేలివెన్ను గ్రామ మాజీ ఉపసర్పంచ్ బూరుగుపల్లి అచ్యుత రామారావుమున్సిఫల్ మాజీ కౌన్స్ లర్ బైపే నాగేశ్వరరావు నిడదవోలు పట్టణ మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యురాలు షేక్ ముంతాజ్ గోపవరం సర్పంచ్ ఆరేపల్లి భాగ్యలక్ష్మి నిజంపూడి సత్యవతి దాసరి సంధ్య దేవళ్ళ సత్యశైలజా జాలాది కౌసల్య కుచ్చర్లపాటి సూర్యకాంతం నామాల బాబి నిడదవోలు పట్టణ యూనిట్ ఇంఛార్జీ కోరాడ రామదాసు కాకరపర్తి నాగేశ్వరరావు యూనిట్ ఇంఛార్జీ అస్మద్ వినోద్ గారపాటి నాగరాజు,చోళ్ళ సుబ్రహ్మణ్యం,కంటిపూడిరాంబాబు,గద్దే చిన్నారావు,అనపర్తి జలమయ్య,అనపర్తి రాంబాబు,దేవళ్ళ శ్రీనివాసు,వార శ్రీదేవి అక్కాబత్తుల శారద,మతి జాలాది కౌసల్య,కొమ్మర చంటి బలుసు సూర్యనారాయణ వీరంతా ఈరోజు సామూహిక నిరాహార ధీక్షలో పాల్గొన్నారు,నిడదవోలు నియోజవర్గంలోని క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జ్ లు, జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు , యువత , అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై దీక్షలో పాల్గొని సంఘీభావం తెలియజేశారు .

కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి మహర్దశ...

- రంగంలోకి పురావస్తు శాఖ అధికారులు...

-కోరుకొండలో ఆలయాలను పరిశీలించిన అధికారులు...

-తొందరలోనే ఆలయాల పునఃనిర్మాణం కోసం పురావస్తు శాఖ నుండి అనుమతులు..

-ఫలించిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కృషి....

రాజానగరం జనవాహిని ప్రతినిధి :- కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ అభివృద్ధికి మరియు రంగనాథ స్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా దేవాలయాలను పురావస్తు శాఖ అధికారులు మంగళవారం నాడు సందర్శించారు .నియోజకవర్గంలోని కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఐదంతస్తుల రాజగోపురం కోటి రూపాయల వ్యయం తో పాటు రంగనాథ స్వామి ఆలయ పునః నిర్మాణానికి ఒక కోటి 15 లక్షల రూపాయలు నిధులు మంజూరు కోసం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) తరపున శ్రీవాణి పథకంలో భాగంగా ఆర్థిక సహకారం తో ఇదివరకే నిధులు మంజూరు చేయించారు.ఇది పురాతన ఆలయం కావడంతో పురావస్తు శాఖ నుంచి కూడా అనుమతులు తీసుకోవలసి ఉండడంతో అందులో భాగంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సూచనల మేరకు పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ సురేష్,పురావస్తు శాఖ ఏ.డీలు వెంకట్రావు,తిమ్మ రాజులు,అన్నవరం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాళం మురళి,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గుర్రాజు,తదితరులతో కలిసి ఆలయ పరిసరాలను పరిశీలించారు.కోరుకొండ లక్ష్మీ నరసింహ స్వామి వంశ పారంపర్య ధర్మకర్త ఎస్పి రంగరాజు బట్టర్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మరిన్ని వివరాలను అడిగి తెలుసు కున్నారు.అనంతరం రాజమహేంద్రవరంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజాను పురావస్తు శాఖ అధికారులు మర్యాదపూర్వకంగా కలుసుకుని, ఆలయ నిర్మాణానికి కావలసిన అనుమతులు త్వరగతిన మంజూరు చేస్తామని ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు తెలియ జేశారు.

సరిహద్దు చెక్ పోస్ట్ దగ్గర పోలీసుల తనిఖీలు

జనవహిని బషీరాబాద్ ప్రతినిది నిన్నటి నుండి ఎలక్షన్ కోడ్ అమలులోకి రాగ బషీరాబాద్ మండల పరిధిలోని సరిహద్దు లోని చెక్ పోస్ట్ దగ్గర పోలీసుల తనిఖీలు నిర్వహించారు అందులో భాగంగా ఈ రోజు 1 లక్ష 10 వేయిల రూపాయలను బషీరాబాద్ ఎస్ ఐ వేణుగోపాల్ గౌడ్ సిజ్ చేశారు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నవాంధ్ర మరియు ఇ%శీ%దర్చెడ్ మార్గంలో బషీరాబాద్ నుండి సేడం వెళ్తున్న వ్యక్తిని తనిఖీ చేయగా 1 లక్ష 10 వేయ్యిల రూపాయలు నగదును సీజ్ చేయడం జరిగింది సీజ్ చేసిన నగదును తహశీల్దారుకు అప్పగిస్తామని ఎస్ ఐ వేణుగోపాల్ గౌడ్ వెల్లడించారు

తోర్రేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలో పాల్గొన్న చందన నాగేశ్వర్

రాజమండ్రి జనవాహిని ప్రతినిధి :- రాజమహేంద్రవరం తోర్రేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలో పాల్గొన్న రూరల్ కోఆర్డినేటర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పచ్చదనం మరియు సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ మరింత పారదర్శకంగా ధాన్యం కొనుగోలు క్షేత్ర స్థాయి లో ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన పూర్తి స్థాయి లో మానవ వనరుల అందుబాటులోకి జీపీఎస్ ట్రాకింగ్ విధానాన్ని పరిశీలన పౌర సరఫరాల విసి %డ% ఎండి జి. వీర్యపాండ్యన్ , కలెక్టర్ డా కే. మాధవీలత 2023-24 ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు చేసే విధానం లో క్షేత్ర స్థాయి లో వాస్తవ పరిస్థితిని అంచనా వేసేందుకు, రైతుల నుంచి సమగ్ర వివరాలు తెలుసుకునేందుకు రావడం జరిగిందని రాష్ట్ర పౌర సరఫరాల వి సి అండ్ ఎండి జీ. వీర పాండ్యన్ పేర్కొన్నారు.మంగళవారం ఉదయం జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించిన తోర్రేడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. జీపీఎస్ ట్రాకింగ్ విధానాన్ని పరిశీలన చెయ్యడం జరిగిందని, కొనుగోలు కేంద్రం నుంచి మిల్లుకు చేరే వరకు వాహనాన్ని ట్రాకింగ్ చెయ్యడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా విసి అండ్ ఎండి జీ. వీర పాండ్యన్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూసేలా ముఖ్యమంత్రి ప్రతి ఒక్క అంశాన్ని రైతుల పక్షాన ఆలోచన చేసి దిశా నిర్దేశం చెయ్యడం జరిగిందన్నారు. ఆమేరకు మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు రైతులకు ఎదురయ్యే సమస్యలు తెలుసు కోవడం జరుగుతోందని అన్నారు. ఏ విధమైన సమస్య వచ్చినా నిస్సందేహంగా అధికారులకు తెలియ చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన తేమ శాతం, తూకం యంత్రాలను, డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించి, సిబ్బందికి సూచనలు చెయ్యడం జరిగింది.కలెక్టర్ కె. మాధవీలత మాట్లాడుతూ, గత రబీ, ఖరీఫ్ సీజన్లో ఎదుర్కొన్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని రైతులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఈ నేపథ్యంలో రైతుల నుంచి స్వయంగా సమస్యలు తెలుసు కోవడం జరిగిందన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఫిర్యాదులు చేసేందుకు జిల్లా, డివిజన్, మండల స్థాయి కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ల అందుబాటులో ఉంచామన్నారు. రైతుల విజ్ఞప్తి మేరకు గత ఏడాది కంటే 10 రోజుల ముందుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. రైతులకు అవసరమైన గన్ని బ్యాగులను ఎప్పటికప్పుడు అందచెయ్యనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో డిసిసీబీ ఛైర్మన్ ఆకుల వీర్రాజు, ఎపి గ్రినరీ %డ% బ్యూటిఫి కేషన్ ఛైర్మన్ చందన నాగేశ్వర్, ఆర్డీవో ఎ. చైత్ర వర్షిణి, పౌర సరఫరాల డి ఎం ఏ. కుమార్, ట్రైనీ ఆర్డీవో ఎం. భాను ప్రకాష్, పి. సువర్ణ, ఇతర అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయండి

జి వి రామకృష్ణారావు



హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు :- చిగురుమామిడి,బుధవారం రోజు చిగురుమామిడి మండల కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా పార్టీ అధ్యక్షులు జి వి రామకృష్ణా రావు హాజరయ్యి ఈనెల 15 వ తేదీన హుస్నాబాద్ పట్టణంలో జరిగే కేసీఆర్ భారీ బహిరంగ సభను విజవంతం చేయాలనీ కార్యకర్తలకి సూచనలు చేశారు. ఈ సభకి దాదాపు చిగురుమామిడి మండలం నుండి పదిహేను వేలమంది తో ఈ సభకి వెళ్తున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత హుస్నాబాద్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందింది అని మెట్ట ప్రాంతమైన చిగురుమామిడి మండలం నేడు జల కల తో పచ్చని పంట పొలాలతో సస్య శామలంగా ఉందన్నారు.ఈ ప్రాంత అభివృద్ధి చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ మరియు హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ కృషి ఎంతో ఉందన్నారు.మరియు వచ్చే ఎన్నికల్లో కార్యకర్తలు నాయకులు అందరు సమిష్టి కృషితో పని చేసి మూడవసారి ఎమ్మెల్యేని గెలిపించాలని కోరారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచారం చేయాలనీ ఈ నెల రోజులు కష్టపడితే ఐదేళ్లు మనం ఎంతో అభివృద్ధి ని చూడొచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి, రైతు బంధు సమితి జిల్లా నాయకులు సాంబారి కొమురయ్య, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి,సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు జక్కుల రవీందర్, ఎంపిటిసి ల ఫోరమ్ అధ్యక్షులు మిట్టపల్లి మల్లేశం, అన్ని గ్రామాల అధ్యక్షులు, సర్పంచ్లు, మాజీ ఎంపిపి లు అందె సుజాత, ఆకవరం మఠం భవాని,మండల పార్టీ కార్యవర్గం మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ స్కీంలతో ఆగమవుతున్న బిఆర్ఎస్

- కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

-కాంగ్రెస్ నేత బుయ్యని మనోహర్ రెడ్డి

వికారాబాద్ జిల్లా అక్టోబర్ 11 జనవాహిని ప్రతినిధి :- తెలంగాణరాజకీయంఆరు గ్యారంటీల స్కీం ప్రకటనతో ఆగమవుతున్న బిఆర్ఎస్ ం కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం అని కాంగ్రెస్ నేత బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ స్కీం లను అమలు చేస్తామని ప్రకటించడంతో బిఆర్ఎస్ నేతలు ఆగమవుతున్నారని కాంగ్రెస్ నేత బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ తో కలిసి తాండూర్ పట్టణంలో పర్యటించారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు చేకూరే ప్రయోజనాలపై వారికి అవగాహన కల్పించారు. ఇటీవల తుక్కుగూడలో జరిగిన సభలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ చేసిన ఆరు గ్యారెంటీ స్కీముల ప్రకటనతో బిఆర్ఎస్ నేతలు అయోమయంలో పడ్డారన్నారు. వీటితో పాటు కాంగ్రెస్ మేనిఫెస్టోలో అనేక ప్రజా రంజక పథకాలు మరిన్ని ప్రకటించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ తాండూర్ లో సైతం కాంగ్రెస్ పార్టీకే ప్రజలందరి మద్దతు ఉందని, ఈసారి కూడా తాండూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ మాజీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి జంప్ ం మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన యువకులు తాండూరు పట్టణంలోని 5వ వార్డు ఇందిరా నగర్ కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అధికార బిఆర్ఎస్ పార్టీ అరాచకాలను, ప్రజా వ్యతిరేక పాలనను విమర్శిస్తూ 200 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరడం హర్షనీయమన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను కులాల పేరుతో విడగొట్టి ఓట్లు రాబట్టాలని చూస్తోందన్నారు. ఇది గ్రహించిన ప్రజలు స్వచ్ఛందంగా ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీస్ స్కీములను అమలు చేస్తుందనే నమ్మకంతోనే చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, ప్రభాకర్ గౌడ్, సంతోష్, ఉద్యమకారులు నాగేందర్, ఎండి బషీర్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాష్ట్ర సమితి చిగురుమామిడి మండల యువజన విభాగం కన్వీనర్ గా తాటికొండ సందీప్ రెడ్డి నియామకం

(హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు) భారత రాష్ట్ర సమితి చిగురుమామిడి మండలం యువ జన విభాగం కన్వీనర్ గా మండలంలోని రేకొండ గ్రామానికి చెందిన తాటికొండ సందీప్ రెడ్డి ని నియ మిస్తున్నట్టు హుస్నాబాద్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు కామిరెడ్డి క్రాంతి తెలిపారు.అనంతరం చిగురు మామిడి మండల అధ్యక్షులు మామిడి అంజయ్య నియామక పత్రాన్ని అం దజేశార ంఈ సందర్భంగా యువజన విభాగం కన్వీనర్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం తనవంతు ప్రయత్నం చేస్తానని తన బాధ్యతను నిర్వర్తిస్తానని తెలిపారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు. అలాగే తనకు సహకరించిన ఏడు మండలాల యువజన విభాగం అధ్యక్షులకు మరియు తనమీద నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పజెప్పిన హుస్నాబాద్ యువజన అధ్యక్షులు క్రాంతిరెడ్డి కి మరియు చిగురుమామిడి మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య , ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి ,శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ కి ధన్యవాదములు తెలియజేసారు.

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా బార్క కృష్ణ యాదవ్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 11 జనవాహిని న్యూస్): చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా బార్క కృష్ణ యాదవును నియమిస్తూ బీఎస్పీ పార్టీ నిర్ణయం తీసుకుంది ఈ మేరకు రాష్ట్ర బీఎస్పీ పార్టీ అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ కాన్సిరాం ఆశయ సాధన కోసం బీఎస్పీ పార్టీలో పనిచేస్తున్నట్లు ఆయన తెలియజేశారు 1300 విద్యార్థుల బలిదానం వల్ల తెలంగాణ ఏర్పడిందని తెలంగాణ కొందరి సొంతం కాకుండా అందరి తెలంగాణగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని అన్నారు భావితరాలను కొత్త ప్రపంచంలోనికి నడిపించడం బహుజనులకు రాజ్యాధికారం కోసం సమిష్టిగా పోరాడవలసిన అవసరం ఉందని అన్నారు

ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి(అక్టోబర్ 11 జనవాహిని న్యూస్): వికారాబాద్ ఈవీ ఎంల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిసర ప్రాంతాలను పరిశు భ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రపరచాలని అధికారులకు సూచించారు. రెండు రోజుల్లో ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉంచేందుకు చర్య చేపట్టాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ తో పాటు పంచాయతీరాజ్ ఉమేష్, తాసిల్దార్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ తాసిల్దార్ రాజేందర్రెడ్డి లు ఉన్నారు.

అభ్యర్థుల ఎన్నికల వ్యయంపై ఎన్నికల కమిషన్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి నారాయణరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 11 జనవాహిని న్యూస్):ఎన్నికల వ్యయం పరిశీలన కోసం ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు పక్కాగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి అన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లు, ఫ్లయింగ్ స్క్వాడ్, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి, వ్యయ పరిశీలన టీంలకు మాస్టర్ ట్రేనీలతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎన్నికల విధుల నిర్వహణ సక్రమంగా జరగాలంటే క్రింది స్థాయి నుండి అందరూ బాగా పని చేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎక్కడ కూడా అనుమతులు పొందకుండా ఫ్లెక్సీలు, బ్యానర్లు, గోడ రాతలను గుర్తించి తొలగించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావలికి విరుద్ధంగా ర్యాలీలు నిర్వహించడం, అక్రమంగా డబ్బులు, మద్యం తరలించడం ఇలాంటి చర్యలు చేపట్టకుండా తక్షణ చర్యలు చేపడుతూ ఉండాలన్నారు. ప్రతిరోజు వార్త పత్రికలలు, టీవీలలో వచ్చే ప్రకటనలను పరిశీలిస్తూ, అనుమతులు లేని వాటిపై ఖర్చులను నమోదు చేయాలన్నారు. ఫేస్ బుక్, ట్విట్టర్, సోషల్ మీడియాలను కూడా పరిశీలించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధంగా ఎలాంటి కార్యక్రమాలు జరగకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరించెందుకు టీంలు కృషి చేయాలన్నారు. సి - విజిల్ యాప్ ద్వారా లైవ్ ఫోటోలు, వీడియోల ద్వారా నేరుగా ఫిర్యాదులు చేసినట్లయితే వెంటనే చర్యలు చేపట్టవచ్చున్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులు - లోకల్ టీవీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశంజిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అన్ని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి తూ.చా తప్పకుండా పాటించాలని సూచించారు. ఎన్నికల ఖర్చులను నిషితంగా పరిశీలన జరిగేందుకు ప్రత్యేక టీమ్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. శాసనసభకు పోటీ చేసే అభ్యర్థి రూ. 40 లక్షలకు మించరాదని అన్నారు. టీవీలలో, వార్తా పత్రికలలో ప్రకటనలు ఇచ్చేముందు ఎం సి ఎం సి ద్వారా తప్పనిసరిగా ముందస్తు అనుమతులు పొందాలని, ప్రకటనలు రెచ్చగొట్టే విధంగా కులం మతం జాతిపై ఇవ్వరాదని, ఇతర పార్టీల వ్యక్తులపై వ్యక్తిగత దూషణలు చేయరాదని సూచించారు. ఎన్నికల నిబంధనలు ప్రకారం మాత్రమే ప్రకటనలు జారీ చేయాలని, ఈనెల తొమ్మిది నుండి వివిధ దినపత్రికలు, టీవీలలో వచ్చే వార్తలను లెక్కలోకి తీసుకోవడం జరుగుతుం దన్నారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీలు నిర్వహించే వివిధ ప్రచార కార్యక్రమాలకు సంబంధించిన రేట్ చాట్లపై చర్చించి ఫిక్స్ చేయడం జరిగింది.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, డి ఆర్ డి ఓ కృష్ణన్, వికారాబాద్ ఆర్డీవో విజయ కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

క్రీడారంగానికి ప్రోత్సాహకాలు పెరగాలి !

దేశానికి గర్వకారణం అయినా క్రీడాకరులను వెన్నుతట్టి ప్రోత్సహించడం వల్ల వారిలో మరింత ఉత్తేజం వస్తుంది. వారికి దేశం పట్ల మరింత మక్కువ పెరుగుతుంది. క్రీడ అంటే క్రికెట్ మాత్రమే కాదన్న రీతిలో మన క్రీడా విధానం ముందుకు సాగాలి. క్రికెట్‌కు లభించిన ఆదరణ అన్నిరకాల క్రీడలకు దక్కేలా చేసే బాధ్యత కూడా కేంద్రానిదే. అప్పుడే పతకాలు సాధించాలి..గెలవాలన్న కసి కూడా పెరుగుతుంది. ఇందుకు తగ్గట్లుగా ప్రధాని మోడీ పతక విజేతలను అభినందించారు. ఇది వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపడం సహజం. అలాగే క్రీడల అభివృద్ధికి కూడా ప్రధాని వారితో చర్చించాలి. క్రీడల కోసం మరిన్ని నిధులు వెచ్చించి మెరికల్లాంటి క్రీడాకారులను తయారు చేసుకోవాలి. అన్ని రకాల క్రీడల్లో ప్రోత్సాహం దక్కేలా చూడాలి. దేశానికి రికార్డు స్థాయిలో పతకాల పంట పడించిన ఆసియన్ గేమ్స్ కంటింజెంట్ ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. చరిత్రను సృష్టించారంటూ ప్రశంసలు కురిపించారు. మహిళా అథ్లెట్లు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని శ్లాఘించారు. మేజర్ ధ్యాన్‌చంద్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఆసియన్ గేమ్స్ టీమ్‌ను మోదీ స్వయంగా కలుసుకుని అభినందించారు. ఆసియా క్రీడల్లో మన నారీశక్తి చూపించిన ప్రతిభను చూసి ఎంతో గర్విస్తున్నట్లు ప్రకటించారు. మీరు సాధించిన విజయాలు ఈదేశంలోని ఆడబిడ్డలను ప్రతిభను చాటుతోందని...ఇండియన్ టీమ్ చూపించిన ప్రతిభాపాటవాలతో దేశంలో పండుగ వాతావరణం నెలకొందని మోదీ అన్నారు. క్రీడాకారుల బృందం చరిత్ర సృష్టించిందని, అథ్లెట్లందరికీ 140 కోట్ల భారతీయుల తరఫున స్వాగతం పలుకుతున్నానని చెప్పడం ద్వారా వారిలో ఆత్మస్థయిర్యం నింపారు. గతంలో కన్నా ఎక్కువ పతకాలతో మనం అత్యుత్తమ ప్రదర్శన చేసినా, చిన్న దేశాలు ఈ క్రీడల్లో చూపిన సామర్థ్యంతో పోలిస్తే భారత ఇంకా వెనుకంజలో ఉందనే చెప్పుకోవాలి. మెరికల్లాంటి అథ్లెట్లను గుర్తించి శిక్షణ ఇచ్చేందుకు టార్గెట్ ఒలింపిక్ పోడియం లాంటి పథకాలు మన దేశంలో ఉన్నాయి. అయితే, ఆ పథకాలు ఎంతమందికి ఉపయోగపడుతున్నాయన్నది ముఖ్యం. ఏదో ఒక క్రీడా సందర్భాన్ని పురస్కరించుకొని క్రీడాకారులకు శిక్షణ, సదుపాయాలను కల్పించడం కాకుండా దీన్ని నిరంతర పక్రియగా కొనసాగించాలి. మరో ఏడాదిలో పారిస్ నగరం వేదికగా ఒలింపిక్స్ జరగబోతున్నాయి. ఇప్పుడు సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుంటూ, తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకొని పారిస్ విశ్వక్రీడా ప్రాంగణంలో మరిన్ని అద్భుతాలు సృష్టించాలి. అందుకు ప్రభుత్వ ప్రోత్సాహం కూడా పెరగాలి. క్రీడల్లో అడుగుపెట్టే ప్రతి భారతీయుడికి భరోసా దక్కాలి. అప్పుడే చైనాలాగా మన క్రీడాకారులు కూడా అద్భుతంగా రాణిస్తారని గుర్తించాలి. క్రీడాకారుల కఠోర శ్రమ, సాధించిన విజయాలతో దేశంలో పండుగ వాతావరణం ఏర్పడింది.మన దేశంలో ప్రతిభకు కొరత లేదని, కానీ కొన్ని ప్రతికూలతల కారణంగా క్రీడాకారుల ప్రతిభను మెడల్స్‌గా మార్చుకోలే కపోతున్నాం. ఆసియా క్రీడల్లో భారత టీమ్ 100కు పైగా మెడల్స్ సాధించుకుంది. 28 స్వర్ణ, 38 రజత, 41 కాంస్య పతకాలు సాధించింది. స్క్వాష్‌లో రెండు స్వర్ణ పతాకలతో సహా ఐదు మెడల్స్ సాధించింది. బ్యాడ్మింటన్‌లో మెన్స్ డబుల్స్‌తో స్వర్ణ పతకంతో సహా మూడు మెడల్స్ సాధించింది. చైనా వేదికగా పక్షం రోజుల పాటు సాగిన ఆసియా క్రీడల యుద్ధానికి తెరపడింది. నలభై దేశాల నుంచి దాదాపు 12వేల మంది అథ్లెట్లు బరిలోకి దిగిన ఈ క్రీడామహోత్సవం భారత్‌కు తీపిగురుతును మిగిల్చింది. కొవిడ్ కారణంగా ఏడాది ఆలస్యంగా మొదలైనా, ఆతిథ్యం విషయంలో చైనా ఎక్కడా రాజీపడ లేదు. ఆరంభోత్స వాలను, ముగింపు వేడుకలను కూడా ఎంతో ఘనంగా నిర్వహించింది. అలాగే, ఎప్పటి లాగే ఈ క్రీడల్లోనూ తన ఆధిపత్యాన్ని చాటుకుంది. 200 స్వర్ణాలు, 111 రజతాలతో కలిపి మొత్తంగా 382 పతకాలతో చైనా క్రీడాకారులు తమకు తిరుగులేదని నిరూపించారు. 186 పతకాలతో జపాన్, 190 పతకాలతో దక్షిణ కొరియా రెండు, మూడు స్థానాలను ఆక్రమించాయి. అయినా భారత్ కూడా గతంతో పోలిస్తే ఎంతో ప్రతిభను కనబర్చింది. మరిన్ని క్రీడా సదుపాయాలు, ప్రోత్సాహం దక్కితే మరింతగా రాణించడం ఖాయమని మన క్రీడాకారులు నిరూపిం చారు. ఈసారి భారత క్రీడాకారులు తమ అమోఘమైన ప్రదర్శనతో, గతంలో ఎన్నడూ లేనంతగా 28 స్వర్ణాలు, 38 రజతాలు, 41 కాంస్యాలతో కలిపి మొత్తంగా 107 పతకాలు కొల్లగొట్టారు. పతకాల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచినా, ఆసియా క్రీడల చరిత్రలో ఇది మనకు రికార్డు. నాలుగేళ్ల క్రితం జకార్తలో జరిగిన క్రీడల్లో 70 పతకాలతో ఫర్వాలేదనిపించిన మన ఆటగాళ్లు ఈసారి కనీసం వంద లక్ష్యంతో హాంగ్జౌకు పయనమయ్యారు. చెప్పినదాని కన్నా ఎక్కువే సాధించారు. ఇది దేశ క్రీడారంగంలో అద్భుత పురోగమ నంగా చూడాల్సిందే. చైనాలో కరోనా పరిస్థితుల దృష్ట్యా ఏడాది ఆలస్యంగా టోర్నమెంట్ జరిగినందున, ఆ సమయాన్ని మన క్రీడాకారులందరూ చక్కగా వినియోగించు కున్నారు. పట్టుదలగా శ్రమించి, ఫలితాన్ని రాబట్టారు. దాదాపు పోటీపడ్డ ప్రతి క్రీడాంశంలోనూ విజయాన్ని అందిపుచ్చుకున్నారు.



సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు వాయిదా

హైదరాబాద్,అక్టోబర్11: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు వాయిదాపడ్డాయి. సింగరేణి అభ్యర్థన మేరకు డిసెంబర్ 27న ఎన్నికలను నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సింగరేణి ఎలక్షన్స్‌ను వాయిదావేయడానికి అంగీకరించింది. నవంబర్ 30వ తేదీలోపు ఎన్నికల తుది జాబితాను రూపొందించి కార్మిక శాఖకు సమర్పించాలని సింగరేణి యాజమాన్యాన్ని న్యాయస్థానం ఆదేశించింది. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని పేర్కొంది. ఈ మేరకు రేపటిలోగా హామీ పత్రం సమర్పించాలని స్పష్టం చేసింది

. అక్టోబర్‌లోగా గుర్తింపు సంఘానికి ఎన్నికలు నిర్వహించాలన్న సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ సింగరేణి యాజమాన్యం అప్పీల్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారించిన ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది. కాగా, అక్టోబర్‌లోగా ఎన్నికలు నిర్వహించాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దుచేయాలని కోరడం లేదని, ఆ గడువును పొడిగించాలని మాత్రమే కోరుతున్నామని యాజమాన్యం తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులంతా శాసనసభ ఎన్నికల విధుల్లో తలమునకలయ్యారని, ఈ పరిస్థితుల్లో అక్టోబర్ నాటికి ఎన్నికలను నిర్వహించడం కష్టమని వివరించారు. ఆరు జిల్లాల్లో 15 యూనియన్లకు 40 వేల మంది కార్మికులు ఉన్నారని, అసెంబ్లీ ఎన్నికల కారణంగా సింగరేణి ఎన్నికల నిర్వహణకు సహకరించలేమని కలెక్టర్లు చెప్పారని తెలిపారు. 15 యూనియన్లల్లో 13 యూనియన్లు ఎన్నికల వాయిదాకు అంగీకరించాయని చెప్పారు. దీనిపై కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వర్కర్స్ యూనియన్లను ఆదేశించిన కోర్టు.. తదుపరి విచారణను ఈ నెల 11కు వాయిదా వేసింది.

సంక్షేమ పథకాకు ఆకర్షితులై పార్టీలోకి

సూర్యాపేట,అక్టోబర్11: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని హుజుర్ నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం హుజుర్ నగర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హుజుర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డు, 14 వ వార్డుకి చెందిన వివిధ పార్టీలకు చెందిన 30 కుటుంబాలు బీఆర్ఎస్ లో చేరాయి. వారికి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేదల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. రైతులకు నిరంతరం కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతందన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హుజుర్ నగర్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అమరనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అమర్ గౌడ్, యూత్ అధ్యక్షుడు సోమగాని ప్రదీప్, 13 వ వార్డు ఇన్‌చార్జి మీసాల కిరణ్,14 వ వార్డు అధ్యక్షుడు అల్వాల నరేష్, మామిడి వసంత్,18 వ వార్డు కౌన్సిలర్ కుంట ఉపేంద్ర సైదులు, కొల్లపూడి చంటి, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

మహిళ దారుణ హత్య

పెద్దపల్లి,అక్టోబర్11 జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. మంథని పట్టణం ఎరుకల గూడెంలో ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి మహిళ గొంతు కోసి హతమార్చారు. మృతురాలు మంథని మండలం గుమ్మనూరు గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీపూర్ రేషన్ డీలర్ బందెల రాజమణిగా గుర్తించారు. సమాచారం అందుకున్నర పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, రాజమణికి నలుగురు పిల్లలు ఉన్నారు. భర్త చనిపోవడంతో సంతోష్ అనే వ్యక్తితో సహజీవనం చేస్తున్నది. భార్య పిల్లలు వున్న సంతోష్ రాజమణిని హత్య చేసి ఉంటాడని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సిద్దిపేట సిఎం బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన హరీశ్‌రావు

సిద్దిపేట,అక్టోబర్11 రాష్ట్రంలో ఎన్నికల నగారా మోగింది. ఇప్పటికే 115 మంది అభ్యర్థులను ఒకేసారి ప్రకటించిన బీఆర్ఎస్ విపక్షాలకు అందనంత దూరంలో నిలచింది. ఇక అసలు సిసలైన పోరాటాన్ని మొదలు పెడుతున్నది. ప్రత్యర్థులను చిత్తుచేసేలా రణగర్జన వినిపించబోతున్నది. అభివృద్ధే అస్త్రాలుగా సీఎం కేసీఆర్ ఎన్నికల సమరాంగణంలోకి అడుగుపెట్టనున్నారు. ఇప్పటికే ప్రచార వ్యూహాన్ని ఖరారుచేశారు. ఈ నెల 15న ఎన్నికల ప్రచార శంఖారావాన్ని పూరించనున్నారు. తొలి విడతలో భాగంగా 17 రోజుల్లో 42 నియోజకవర్గాలను చుట్టిరానున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 17న సిద్దిపేటలో ప్రచారం చేయనున్నారు. ప్రగతి-ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తారు. నేపథ్యంలో సభా స్థలిని మంత్రి హరీశ్‌రావు పరిశీలించారు. అధికారులు సలహాలు, సూచనలు అందించారు. స్వరాష్ట్రంలో జరిగిన రెండు ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రచార పర్వాన్ని హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి ప్రారంభించినట్టే ఈ సారీ అక్కడి నుంచే ప్రారంభించనున్నారు. తొలి విడతగా 17 రోజుల్లో 42 నియోజకవర్గాలను చుట్టే బాధ్యతను కేసీఆర్ నెత్తికెత్తుకున్నారు. 17 రోజుల షెడ్యూల్‌లో నవంబర్ 9న రెండు నియోజకవర్గాల్లో నామినేషన్లు దాఖలుచేసి సభల్లో పాల్గొంటారు. 15వ తేదీన హుస్నాబాద్ సభతో ప్రచారం జోరు మొదలు కానున్నది. 15 నుంచి 18వ తేదీ వరకు 5 నియోజకవర్గాల్లో సభలు నిర్వహిస్తారు. దసరా పండుగ తర్వాత 26 నుంచి తిరిగి ప్రచారం ప్రారంభిస్తారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరణ మృదంగం

24 గంటల్లో తొమ్మిది మరణాలు

8 రోజుల్లోనే 108కు మరణాల చేరిక సంఖ్య

ముంబాయి, అక్టోబర్11 మహారాష్ట్రలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరణ మృదంగం కొనసాగుతోంది. వివిధ కారణాలతో రోగులు వరుసగా ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవలే నాందేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో 48 గంటల్లో 31 మరణాలు సంభవించిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి అక్కడ మరణాలు నమోదయ్యాయి. 24 గంటల వ్యవధిలోనే పసికందుతో సహా మొత్తం 11 మంది రోగులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో నాందేడ్ ఆసుపత్రిలో గత 8 రోజుల వ్యవధిలోనే వివిధ కారణాలతో మరణించిన వారి సంఖ్య 108కి పెరిగింది. గత 24 గంటల వ్యవధిలో పలు కారణాలతో మొత్తం 1,100 మంది రోగులు వైద్యచికిత్స కోసం ఆసుపత్రికి వచ్చినట్లు అధికారులు తెలిపారు. వారిలో 191 మంది ఆసుపత్రిలో చేరినట్లు వివరించారు. కాగా, మరణాల రేటు గతంతో పోలిస్తే కాస్త తగ్గినట్లు వైద్యులు వెల్లడించారు. అంతకుముందు 24 గంటల్లో సగటు మరణాల రేటు 13గా ఉండేదని.. ప్రస్తుతం ఆ సంఖ్య 11కి పడిపోయినట్లు వివరించారు. కాగా, ఆసుపత్రిలో రోగుల వరుస మరణాలకు మందుల కొరతే కారణమని వస్తున్న వార్తలపై సదరు వైద్య వర్గాలు కొట్టిపారేశారు. కాగా, ఇటీవలే మహారాష్ట్రలోని పలు ఆసుపత్రుల్లో కూడా రోగులు వరుసగా ప్రాణాలు కోల్పోయారు. నగరంలోని ఛత్రపతి శంభాజీనగర్‌లోని జీఎంసీహెచ్‌లో 24 గంటల్లో 18 మరణాలు నమోదయ్యాయని ఓ అధికారి తెలిపారు. నాగ్‌పూర్ ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రి (ఉఓఅఉ)లో 24 గంటల వ్యవధిలో 14 మంది మరణించినట్లు ఆసుపత్రి అధికారులు వెల్లడించారు. అదేవిధంగా, నగరంలోని ఇందిరా గాంధీ ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రిలో 24 గంటల్లో తొమ్మిది మరణాలు సంభవించినట్లు ఆసుపత్రి సీనియర్ వైద్యులు తెలిపారు.

.

శరన్నవరాత్రి ఉత్సవాలకు

ఇంద్రకీలాద్రి సిద్ధం

– 1.70 లక్షల మంది దర్శించుకునేలా ఏర్పాట్లు

హైదరాబాద్,అక్టోబర్11 అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ కొలువైఉన్న విజయవాడలోని ఇంద్రకీలాద్రి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు సిద్ధమవుతున్నది. ఈ నెల 15 నుంచి 23 వరకు తొమ్మిదిరోజుల పాటు అంగరంగ వైభవైంగా వేడుకలను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఉత్సవాల సందర్భంగా రోజుకు లక్షా 70 వేల మంది దుర్గమ్మను దర్శించుకునే ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు. పత్రి సెకనుకు ఇద్దరు, ముగ్గురు భక్తులు దర్శించుకోవచ్చని వెల్లడించారు. రోజుకు 4 గంటలు పూజలు, నివేదనలు, 20 గంటలపాటు భక్తుల దర్శనాలు ఉంటాయన్నారు. ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రొటోకాల్ ఉన్నవారు స్వయంగా వస్తేనే అనుమతిస్తామని స్పష్టం చేశారు. అక్టోబర్ 15న ఇంద్రకీలాద్రిపై దేవీ నవరాత్రులు ప్రారంభమవుతాయి. 23న విజయదశమి రోజున 10.30 గంటలకు పూర్ణాహుతితో వేడుకలు ముగుస్తాయి. ఉత్సవాలు జరిగే తొమ్మిది రోజుల్లో అమ్మవారు తొమ్మిది అలంకారాల్లో భక్తులకు దర్శనమిస్తారు. మొదటి రోజైన ఆదివారం.. స్నాపనభిషేకం అనంతరం అమ్మవారి ప్రత్యేక దర్శనాలు ప్రారంభమవుతాయి. ఆరోజున బాలాత్రిపుర సుందరి దేవిగా దుర్గమ్మ దర్శనం ఇవ్వనున్నారు. 16న గాయత్రీ దేవిగా, 17న అన్నపూర్ణ దేవిగా అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. ఇక నవరాత్రుల్లో నాలుగో రోజైన 18వ తేదీన మహాలక్ష్మి దేవిగా, 19న లలితా త్రిపుర సుందరి దేవిగా కొలువుదీరనున్నారు. నవరాత్రుల్లో ఆరో రోజు అక్టోబర్ 20న మూలా నక్షత్రంలో దుర్గమ్మ సరస్వతి దేవిగా, 21న కనకదుర్గ దేవిగా, 22న మహిషాశుర మర్దినిగా, నవరాత్రుల్లో చివరి రోజు 23న రాజరాజేశ్వరి దేవిగా దర్శనమిస్తారు. అయితే మొదటి రోజు అమ్మవారి స్నాపనభిషేకం అనంతరం ఉదయం 9 గంటల తర్వాత అమ్మవారి దర్శనాలు ప్రారంభం అవుతాయని అధికారులు తెలిపారు. రాత్రి 10 గంటల వరకు భక్తులు దుర్గమ్మను దర్శించుకునే వీలుకల్పించామన్నారు. మిగతా రోజుల్లో తెల్లవారు జామున 4 గంటల నుంచే దర్శనాలు ప్రారంభంమవుతాయని చెప్పారు. ఉన్న అమ్మవారిని తెల్లవారు జామున 2 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు దర్శించుకోవచ్చని వెల్లడించారు.

జనం నాడి తెలిసిన నాటు వైద్యుడు కెసిఆర్

- ఎక్కడ తగ్గాలో..ఎక్కడ నెగ్గాలో తెలిసిన తాంత్రికుడు
- జనంతో ఎలా చప్పట్లు కొట్టించాలో తెలిసిన భూతవైద్యుడు
- ముచ్చటగా మూడాసారి గద్దెనెక్కే వ్యూహాల్లో అపర చాణుక్యుడు

హైదరాబాద్,అక్టోబర్11 తెలంగాణ ఎన్నికల నగారా మోగడంతో..ఇప్పుడు ముచ్చటగా మూడోపసారి గద్దెనెక్కడం ఎలా అన్న వ్యూహాల్లో కెసిఆర్ తలమునకలయ్యారు. అందుకు తగ్గట్లుగా ప్రణాళికలు రచిస్తున్నారు. మేనిఫెస్టోను రూపొందిస్తున్నారు. ఇప్పటికే అన్ని వర్గాలను ఆకట్టుకునేలా తెలంగాణ పథకాలు అమలవుతున్నాయి. మరిన్ని పథకాలతో ప్రజల్లో సానుకూలత సాధించేందుకు తండ్రీ తనయులు ఇద్దరూ వ్యూహరచన చేస్తున్నారు. కేసీఆర్ లేదా కేటీఆర్ మాట మాత్రమే అధికార పార్టీలో తుది నిర్ణయం. వాళ్లిద్దరూ ఎలా చెప్తే అలా నడుచుకోవడం తప్ప కేడర్ కు మరో మార్గం లేదు. ఇప్పటికే రెండు సార్లు అధికారంలోకి రావడంతో పార్టీ పటిష్టంగా ఉంది. ఆర్థికంగా కూడా ఆ పార్టీని కొట్టేవాళ్లే లేరు. పోల్ మేనేజ్ మెంట్లో కేసీఆర్ సిద్ధహస్తులు. కేసీఆర్ సర్కార్ పైన విపక్షాలు ఎన్ని అవినీతి ఆరోపణలు చేస్తున్నా.. జనం పట్టించుకోవట్లేదు. ఇందుకు కారణం బీజేపీ, కాంగ్రెస్ లతో పోల్చితే కేసీఆరే బెటర్ అని వాళ్లు భావిస్తుండడమే. ప్రజల నాడి కేసీఆర్‌కు తెలిసినంతగా, ప్రస్తుతం తెలంగాణలోని ఏ నేతలకు లేదు. కాబట్టి కాంగ్రెస్, బీజేపీలు ఇలా ఉన్నంతకాలం తెలంగాణలో బీఆర్ఎస్ కు తిరుగుండదు. ముఖ్యమంత్రి కేసీఆర్ మూడో సారి అధికారంలోకి రావడమే ధ్యేయంగా పని చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసమే పుట్టిన ఉద్యమ పార్టీగా, బీఆర్ఎస్ తన లక్ష్యాన్ని ముద్దాడి గమ్యాన్ని చేరింది. 2014 ఎన్నికల్లో సింగిల్‌గా పోటీ చేసి 63 మంది ఎమ్మెల్యేలను గెలిచి తొలి విడత అధికారంలోకి వచ్చారు కేసీఆర్ 2018 ఎన్నికల్లో 88 మంది ఎమ్మెల్యేలతో బీఆర్ఎస్ రెండోసారి అధికారాన్ని సొంతం చేసుకుంది. మొదటిసారి కన్నా రెండోసారి 25 అసెంబ్లీ స్థానాలను అదనంగా గెలుచుకుంది. ముచ్చటగా మూడోసారి జరుగుతున్న ఎన్నికల్లో సెంచరీ కొడతామని పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. బీసీలు, దళితులు, ఎస్టీలు, ఉద్యోగులు ఇలా, సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కొత్త కొత్త పథకాలు ప్రకటించారు. ఉద్యోగులకు 5శాతం ఐఆర్, సింగరేణి బొగ్గు కార్మికులకు దసరా బోనస్, అన్నదాతలకు రైతుబంధు, లక్ష వరకు రుణ మాఫీ వంటి పథకాలతో ప్రజల్లో తిరుగులేని బలాన్ని సంపాదించుకున్నారు సీఎం కేసీఆర్. అందుకే పొత్తుల్లేని పోరుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత జరిగే మూడో అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ ఒంటరిగానే బరిలోకి దిగుతోంది. బీఆర్ఎస్ ముఖ్యమంత్రి అభ్యర్థి కేసీఆరే. తెలంగాణపై పూర్తి అవగాహన ఉంది. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 115 స్థానాలకు అభ్యర్థులను బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రకటించారు. కేవలం నాలుగు స్థానాలను మాత్రమే పెండింగ్ పెట్టారు. మెజార్టీ సీట్లు సిట్టింగ్‌లకే కేటాయించారు. కొన్ని చోట్ల అభ్యర్థులను మార్చి, కొత్త వారిని బరిలోకి దించారు. పదేళ్లలో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయిదాకా ప్రతి ఎన్నికకు బీఆర్ఎస్ బలపడుతూ వచ్చింది. 2018 ఎన్నికల్లో 88 మంది ఎమ్మెల్యేలతో అజేయశక్తిగా నిలిచిన బీఆర్ఎస్‌లోకి ఇతర పార్టీల ఎమ్మెల్యేలు వచ్చి చేరారు. దీంతో ప్రస్తుతం బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య 105కు చేరింది. మొత్తం 119 నియోజకవర్గాల్లో 105 స్థానాలు బీఆర్ఎస్ చేతిలో

ఉన్నాయి. ఎమ్మెల్యేలతో సంబంధం లేకుండా సీఎం కేసీఆర్‌పై సుమారు 40శాతం మంది ఓటర్లు విశ్వాసం కలిగుండడం ఆ పార్టీకి కలిసొచ్చే ప్రధానాంశం. దీంతోపాటు ప్రతిపక్ష పార్టీల మధ్య ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలిపోవడం, ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్‌లో ఐక్యత లేకపోవడం బీఆర్ఎస్‌కు కలిసొచ్చే అంశాలు. జనం నాడి, తెలంగాణ ప్రజల మనోభావాలు తెలిసిన కేసీఆర్, ఆర్టీసీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం, ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ, సింగరేణి కార్మికులకు దసరా బోనస్ ప్రకటించారు. రైతు రుణ మాఫీలతోపాటు మరిన్ని అస్త్రాలు తమ అమ్ములపొదిలో ఉన్నాయని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. అలాగే గ్రామసర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ఇలా అన్ని స్థాయిల్లో బీఆర్ఎస్‌ను తట్టుకునే శక్తి మరే పార్టీకి లేదు. రాష్ట్రవ్యాప్తంగా 4,470 మంది సర్పంచ్‌లుంటే, అందులో బీఆర్ఎస్ సర్పంచ్‌లే 2,973 మంది ఉన్నారు. 538 మంది జడ్పీటీసీల్లో 449 మంది, 5,816 ఎంపీటీసీల్లో 3,571 మంది బీఆర్ఎస్ వాళ్లే. రాష్ట్రంలో 33 జిల్లాలుంటే 32 జిల్లా ప్రజాపరిషత్తులు, 120 మున్సిపాలిటీల్లో 112 మున్సిపాలిటీలు బీఆర్ఎస్‌వే. ఇలా గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా అన్ని స్థాయిల్లో బీఆర్ఎస్‌ను ఏ పార్టీ ఎదుర్కోలేకపోయింది. స్వరాష్ట్ర సాధనలో భాగంగా తెలంగాణకు జై కొట్టాలని బీఆర్ఎస్ 2004 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకుంది. తెలంగాణకు బద్ధ శత్రువుగా ఉన్న టీడీపీని, సీపీఎం చేత జై తెలంగాణ అనిపించాలని 2009లో మహాకూటమిగా ఏర్పడి ఆ పార్టీలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేసింది. అప్పుడు పొత్తుల లక్ష్యం రాష్ట్ర సాధనలో భాగమైంది. రాష్ట్ర సాధన అనంతరం బీఆర్ఎస్ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోలేదు. ప్రజాబలం, పార్టీ బలం రెండూ ఉన్న పార్టీగా బీఆర్ఎస్ మరోసారి తన ప్రత్యేకతను నిరూపించుకుంది. రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి దాకా అన్ని స్థాయిల్లో పార్టీ ప్రధాన కమిటీతోపాటు అనుబంధ కమిటీల దాకా విస్తృత నెట్‌వర్క్‌తో అజేయశక్తిగా ఉంది. 80 లక్షల సాధారణ సభ్యులు, క్రియాశీల సభ్యులతో పార్టీ నిర్మాణం బలంగా ఉన్న పార్టీగా బీఆర్ఎస్ రికార్డు నెలకొల్పింది. ఎస్సీలకు దళితబంధు కింద పది లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నారు. గిరిజనులకు పోడు భూములకు పట్టాలిచ్చి వారిని తమవైపు తిప్పుకున్నారు. 2018 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం, రైతు రుణమాఫీ అమలు చేశారు. రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్తు, సాగునీరు వంటి పథకాలను అందిస్తున్నారు. ఎన్ని కష్టనష్టాలు వచ్చినా, ఆరునూరైనా రైతుల సంక్షేమాన్ని, వ్యవసాయాభి వృద్ధి కోసం పని చేస్తున్నారు.

తురిమిన కొబ్బరి,క్యారెట్ కింద పడకుండా..

వంటి వాటిని తురమటానికి ఎన్నో రకాలు అందుబాటులో ఉన్నాయి. వాటిని ప్లేటుపైనో, గిన్నెలోనో పెట్టుకుని జాగ్రత్తగా తురుముతూ ఉంటాం.

అయినా సరే కొంత కింద పడిపోతుంది. అలా కాకుండా ఇప్పుడు 'గ్రేటర్ బాక్సు' అందుబాటులోకి వచ్చింది.

మూత ఉన్న డబ్బాల్లా కనిపిస్తుంది. పైన తురిమేందుకు గ్రేటర్ ఉండటమే వీటి ప్రత్యేకత. ఆ రంధ్రాలు కూడా రెండుమూడు సైజుల్లో ఉండటంతో మరీ సన్నగా లేదా కాస్త లావుగా, స్లైసుల్లా%ౌ% ఇలా కావాల్సినట్లుగా తురుముకోవచ్చు. అలా తురిమిన పదార్థం కూడా డబ్బాలోనే పడుతుంది. అవసరం అయితే ఆ డబ్బాను నేరుగా ఫ్రిజ్లోనే పెట్టుకోవచ్చు.

షియోమీ ఫోన్లలో MIUI కి బదులుగా MiOS ప్లాట్‌ఫామ్..

కొత్త మార్పులతో ప్రయోజనాలు ఇవే..

: ఒకప్పుడు ఇండియాలో షియోమీ ఫోన్స్ హాట్ కేకుల్లా అమ్ముడుపోయేవి. కానీ ఇప్పుడు దేశంలో వాటి అమ్మకాల జోరు తగ్గింది. శామ్‌సంగ్, వివో, ఒప్పో, రియల్‌మీ ఇలా చెప్పుకుంటే పోతే చాలా కంపెనీలు ఇండియన్ మార్కెట్లో అద్భుతమైన ఫీచర్లతో సరసమైన ధరలకే ఫోన్లను తీసుకొస్తున్నాయి.

ఈ పోటీని కంపెనీ తట్టుకోలేకపోతోంది. వీటికి మించి మెరుగైన యూజర్ ఎక్స్‌పీరియన్స్, కొత్త ఫీచర్లు అందించి ప్రపంచవ్యాప్తంగా సేల్స్ పెంచుకోవాలని కంపెనీ చూస్తోంది. ఆ ప్రయత్నాల్లో భాగంగా ప్రస్తుతం షియోమీ (%శఖుశీఎఅ) వీ×ఖ×% ఆండ్రాయిడ్ స్కిన్‌ను %వీఱూ% అనే కొత్త ప్లాట్‌ఫామ్‌తో భర్తీ చేయాలని చూస్తోంది. ఎమ్ఐయూఐ (%వీ×ఖ×%) 13 సంవత్సరాలకు పైగా ఫోన్లలో ఉంటోంది. దీని స్థానంలో కొత్త %ఖ×% తీసుకురావడం ఒక పెద్ద మార్పు అని చెప్పవచ్చు.

యాపిల్ నుంచి కాపీనా..

%వీఱూ% మరొక ఆండ్రాయిడ్ స్కిన్ అవుతుందా లేదా పూర్తిగా కొత్త ఆపరేటింగ్ సిస్టమా అనే దానిపై ప్రస్తుతానికి క్లారిటీ లేదు. అయితే యాపిల్ %ఱూ%, మ్యాక్ఓఎస్ (%ఖుఖూ%) పేర్ల లాగానే షియోమీ %వీఱూ% పేరు కూడా ఉండటం చూస్తుంటే.. షియోమీ డిజైన్, ఫంక్షనాలిటీ పరంగా యాపిల్ నుంచి ఇన్‌స్పైర్ అయి ఈ కొత్త %వీఱూ% తీసుకొస్తోందని అర్థం అవుతోంది. కొంతమంది %వీఱూ% కొత్త ఆండ్రాయిడ్ స్కిన్ అని విశ్వసిస్తుండగా, మరికొందరు ఇది కొత్త ఆపరేటింగ్ సిస్టమ్ అని నమ్ముతున్నారు. %వీఱంంవన ౨శ్శీఅ ఱువీ×%: లోన్ ఈఎంఐ మిస్ చేశారా..? ఆందోళన పడకుండా ఇలా చేయండి..

కొత్త %ఱూ..షియోమీ ఆండ్రాయిడ్ ఓపెన్ సోర్స్ ప్రాజెక్ట్)ని ఉపయోగించి %వీఱూ%ను అభివృద్ధి చేసే అవకాశం కూడా ఉందని నివేదికలు పేర్కొంటున్నాయి. అదే పద్ధతిలో డెవలప్ చేస్తే ఆ %ఱూ% ఆండ్రాయిడ్ యాప్స్‌కు సపోర్ట్ చేయవచ్చు. %వీఱూ% ఎలా ఉంటుందో తెలియ రాలేదు కానీ షియోమీ ప్రస్తుతం ఫోన్లలో ఇస్తున్న ఆండ్రాయిడ్‌కి ఇది భిన్నంగా ఉండే అవకాశం ఎక్కువ. ఎందుకంటే షియోమీ ఇప్పటికే %వీఱూ% పేరు, %ఎఅశీం.ఎఅ% డొమైన్‌ను ప్రత్యేకంగా ట్రేడ్‌మార్క్ చేసింది. దీన్ని బట్టి అది సొంత ఓఎస్ కావచ్చని తెలుస్తోంది. చైనీస్ మీడియాలో %వీఱూ% డెవలపర్ బీటా సర్కులేట్ అవుతున్నట్లు కూడా రిపోర్ట్స్ వచ్చాయి. షియోమీ లవర్స్‌కు ఇది ఒక ఎగ్జైటింగ్ న్యూస్ అని చెప్పవచ్చు. ఎందుకంటే కంపెనీ సొంత సాఫ్ట్‌వేర్ ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తుంది.

షేర్లు బైబ్యాక్ ప్రకటించిన టీసీఎస్..

కంపెనీ క్యూ2 లాభాల వివరాలు..

: దేశీయ టెక్ దిగ్గజం టీసీఎస్ సెప్టెంబరుతో ముగిసిన రెండవ త్రైమాసిక ఫలితాలను నేడు ప్రకటించింది. స్టాక్ మార్కెట్లు ముగిసిన కొద్ది సేపటి తర్వాత కంపెనీ తన ఆర్థిక ఫలితాలను వెల్లడించింది.

సెప్టెంబరు త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.11,342 కోట్లుగా నమోదైంది. ఇది %ఱుశీ% ప్రాతిపదికన 2.4 శాతం అధికంగా నమోదైంది. ఇదే సమయంలో కంపెనీ ఆదాయం గత త్రైమాసికం కంటే 0.5 శాతం అధికంగా రూ.59,691 కోట్లుగా నమోదైంది. ఇదే క్రమంలో ఈబీఐటీ మార్జిన్ స్వల్పంగా పెరిగి 24.3 శాతంగా ఉంది. ఇది నిపుణుల అంచనాలకు అనుగుణంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఇదే సమయంలో కంపెనీ షేర్ హోల్డర్లకు రూ.9 చొప్పున ఇంటెరిమ్ డివిడెండ్ ప్రకటించింది. టీసీఎస్ రెండవ త్రైమాసిక సమయంలో పెద్ద ఆర్డర్లను సాధించినప్పటికీ అవి పెద్దగా ప్రభావాన్ని చూపించలేకపోయాయి. ఈరోజు టీసీఎస్ బోర్డు రూ.17,000 కోట్ల విలువైన షేర్లను బైబ్యాక్ రూపంలో తిరిగి కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ఒక్కో షేరుకు రూ.4,150 ధర చెల్లించనున్నట్లు ప్రకటించింది. దీంతో ఆరేళ్ల కాలంలో ఐదవ సారి కంపెనీ షేర్ బైబ్యాక్‌ను ప్రకటించింది. మొత్తం రెండవ త్రైమాసిక కాలంలో టీసీఎస్ 11.2 బిలియన్ డాలర్లు విలువైన డీల్స్ కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. దీంతో కంపెనీ త్రైమాసిక వృద్ధిలో అధిక త్రైమాసికాన్ని చూసింది. ఈరోజు స్టాక్ మార్కెట్లు ముగిసే సమయంలో టీసీఎస్ స్టాక్ ధర ఎన్ఎస్ఈలో రూ.3,613 వద్ద ముగిసింది. ప్రస్తుత ధర కంటే రూ.537 ఎక్కువ రేటుకు షేర్లను పెట్టుబడిదారుల నుంచి కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించింది.

పాక్ క్రికెటర్లు చీటింగ్ చేశారా?

బౌండరీ లైన్ మార్చేశారా? వీడియో వైరల్

వరల్డ్ కప్ ప్రారంభానికి ముందు పాకిస్థాన్ క్రికెట్ టీమ్ వార్తల్లో నిలిచింది. ఆసియా కప్‌లో ఘోర పరాజయం.. అలాగే ప్రపంచకప్ వార్మప్ మ్యాచ్‌లు రెండింటిలోనూ 300కు పైగా పరుగులు చేసినా పరాజయం కావడంతో ఆ జట్టుపై తీవ్ర విమర్శలు వచ్చాయి.ఇక మెగా టోర్నీ క్రికెట్ ఆరంభంలో పాక్ క్రికెట్ జట్టు ఆటతీరు చాలా మందిని విస్మయ పరిచింది. నెదర్లాండ్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో త్రుటిలో ఓటమి నుంచి తప్పించుకుంది. వీటన్నింటి మధ్య పాక్ జట్టు ఇప్పుడు కొత్త వివాదంతో మరోసారి వార్తల్లో నిలిచింది . వివరాల్లోకి వెళితే.. ప్రపంచకప్‌లో పాకిస్థాన్ తన రెండో మ్యాచ్‌లో శ్రీలంకతో తలపడింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక పాక్ బౌలర్లను చిత్తు చేసి 344 పరుగుల భారీ స్కోరు చేసింది. కుశాల్ మెండిస్ కేవలం 77 బంతుల్లో 122 పరుగులతో మెరుపు సెంచరీతో విజృంభించాడు. అతనితో పాటు సదీర సమరవిక్రమ కూడా సెంచరీ బాదేశాడు. మెండిస్ కేవలం 65 బంతుల్లోనే సెంచరీ చేయడం గమనార్హం. అతను క్రీజులో ఉన్నంత సేపు పాక్ బౌలర్లు చేష్టలుడిగిపోయారు. అయితే లంక ఇన్నింగ్స్ 29వ ఓవర్లో హసన్ అలీ బౌలింగ్ లో భారీ షాట్ ఆడిన మెండిస్ డీప్ మిడ్ వికెట్ బౌండరీ లైన్ దగ్గర క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఇమామ్ ఉల్ హక్ ఈ క్యాచ్‌ను అందుకున్నాడు. అయితే ఇమామ్ బంతిని క్యాచ్ పట్టుకుని కింద పడిపోయాడు. అయితే ఇక్కడ ఇమామ్ బౌండరీ లైన్ గుర్తును తాకడం స్పష్టంగా కనిపించింది. కాబట్టి ఎవరో బౌండరీ లైన్‌ను వెనక్కి నెట్టినట్లు అనిపించింది. ఆ తర్వాత ఇమామ్ క్యాచ్‌కి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారగా, ఫీల్డింగ్‌లో పాకిస్థాన్ జట్టు మోసం చేస్తోందని పలువురు యూజర్లు ట్విట్టర్‌లో ప్రశ్నలు సంధించారు

సెంచరీతో చెలరేగిన రిజ్వాన్ వివాదస్పద ట్వీట్!

ఆటను వదిలి ఇతర అంశాల్లోకి!

పాకిస్తాన్ వికెట్ బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్ వివాదాస్పద ట్వీట్‌తో విమర్శలు మూటగట్టుకుంటున్నాడు. ఆటతో సంబంధంలోని విషయంలో తలదూర్చి నెటిజన్ల చేతికి చిక్కాడు.

వన్డే వరల్డ్‌కప్-2023లో భాగంగా శ్రీలంకతో మ్యాచ్‌లో రిజ్వాన్ అదరగొట్టిన విషయం తెలిసిందే.

హైదరాబాద్‌లోని ఉప్పల్ వేదికగా మంగళవారం నాటి మ్యాచ్‌లో లంక విధించిన 345 పరుగుల భారీ లక్ష్యాన్ని పాక్ ఛేదించడంలో కీలక పాత్ర పోషించాడు. ఓపెనర్ అబ్దుల్లా షఫీక్(113)తో కలిసి అద్భుత ఇన్నింగ్స్ ఆడి పాకిస్తాన్‌కు రికార్డు విజయం అందించాడు.

121 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో చెలరేగి.. 131 పరుగులతో రాణించి జట్టును గెలుపుతీరాలకు చేర్చాడు. అజేయ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుని ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. ఈ నేపథ్యంలో మ్యాచ్ అనంతరం ఎక్స్ వేదికగా రిజ్వాన్ చేసిన పోస్టు విమర్శలకు కారణమైంది.

గాజాలో ఉన్న నా సోదర, సోదరీమణుల కోసం "జట్టు విజయంలో నా వంతు పాత్ర పోషించడం సంతోషంగా ఉంది. ఇది సమిష్టి విజయం. అబ్దుల్లా షఫీక్, హసన్ అలీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలపాలి. వాళ్ల వల్లే గెలుపు సులువైంది.

హైదరాబాద్ ప్రజలకు మేము రుణపడి ఉంటాం. మీ ఆతిథ్యానికి.. మాకు మద్దతుగా నిలిచినందుకు కృత?జ్ఞతలు" అని రిజ్వాన్ రాసుకొచ్చాడు. అయితే, పోస్ట్ ఆరంభంలో.. "ఇది గాజాలో ఉన్న మా సోదర, సోదరీమణుల కోసం" అంటూ ప్రార్థన చేస్తున్నట్లుగా ఉన్న ఎమోజీని షేర్ చేయడంతో నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది.

చరిత్ర సృష్టించిన ఆఫ్గానిస్తాన్ కెప్టెన్..

వరల్డ్‌కప్‌లో తొలి క్రికెటర్‌గా!

ఆఫ్గానిస్తాన్ కెప్టెన్ హష్మతుల్లా షాహిదీ అరుదైన ఘనత సాధించాడు. వన్డే వరల్డ్‌కప్‌లో అత్యధిక ఫిఫ్టి ప్లస్ స్కోర్లు సాధించిన ఆఫ్గాన్ క్రికెటర్‌గా నిలిచాడు.

వన్డే ప్రపంచకప్-2023లో? భాగంగా ఢిల్లీ వేదికగా భారత్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో చెలరేగిన హష్మతుల్లా షాహిదీ.. ఈ అరుదైన ఘనతను తన పేరిట లిఖించుకున్నాడు.

ఇప్పటివరకు వరల్డ్‌కప్‌లో షాహిదీ 3సార్లు ఏభై పైగా పరుగులు సాధించాడు. అంతకుముందు ఈ రికార్డు ఆఫ్గాన్ మిడిలార్డర్ బ్యాటర్ నజీబుల్ జర్దాన్(2సార్లు) పేరిట ఉండేది. అదే విధంగా వరల్డ్‌కప్‌లో ఫిఫ్టీ ప్లస్ స్కోర్ సాధించిన తొలి ఆఫ్గాన్ కెప్టెన్‌గా కూడా షాహిదీ రికార్డులకెక్కాడు. ఇక టీమిండియాతో మ్యాచ్‌లో 88 బంతులు ఎదుర్కొన్న షాహిదీ 8 ఫోర్లు, 1 సిక్స్‌తో 80 పరుగులు చేశాడు.

టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్గాన్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 272 పరుగులు చేసింది. ఆఫ్గాన్ బ్యాటర్లలో కెప్టెన్ హష్మతుల్లా షాహిదీ(80) పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా.. అజ్మతుల్లా ఒమర్జాయ్(62) పరుగులతో రాణించాడు.

కొన్ని సిన్స్ కోసం చాలా కష్టపడ్డా

నేను యాక్షన్ సినిమాలకు అభిమానిని. అలాంటి నేను యాక్షన్ సన్నివేశాల్లో నటించటం ఎంతో ఎగ్జయిటింగ్‌గా అనిపించింది. జోయా పాత్ర పోషించడంతో నా కల నెరవేరినట్లయింది" అని కత్రినా కైఫ్ అన్నారు. సల్మాన్ ఖాన్ నటించిన "టైగర్' చిత్రానికి ఫ్రాంచైజ్‌గా వస్తున్న చిత్రం 'టైగర్-3'. కత్రినా కైఫ్ యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో తొలి లేడీ స్పై ఆఫీసర్‌గా నటించారు. ఈ చిత్రంలో సల్మాన్ ఖాన్ పోషించిన టైగర్ పాత్రకు ధీటుగా ఉండే జోయా పాత్ర ఉంటందని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమా గురించి యశరాజ్ ఫిల్మ్స్ మేకర్స్ మాట్లాడుతూ"టైగర్ ఫ్రాంచైజీలో జోయా పాత్రను కత్రినా కైఫ్ తప్ప మరొకరు చేయలేరు" ని చెబుతూ ఈ చిత్రంలోని జోయా పాత్రధారి కత్రినా పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కత్రినా మాట్లాడుతూ "వైఆర్ఎఫ్ సంస్థ రూపొందిస్తోన్న స్పై యూనివర్స్‌లో తొలి లేడీ స్పై పాత్ర జోయా. ఆ పాత్రను నేను పోషించటం ఎంతో గర్వంగా ఫీల్ అవుతున్నాను. భయానికి లోను కాకుండా ధై?ర్యంగా ముందుకు సాగిపోయే జోయా క్యారెక్టర్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆ పాత్ర సహృదయం కలది. తనవారిని రక్షించుకుంటూనే విధేయత చూపగల మనస్తత్వం ఆమె సొంతం. అవసరం ఉన్న ప్రతీ చోట ప్రత్యక్షం కావటంతో పాటు అక్కడ మానవత్వాన్ని చూపుతుంటుంది. జోయా పాత్రను పోషించటం సవాల్‌గా అనిపించింది. ప్రతి సినిమా నాకొక పరీక్షగానే భావిస్తాను. అందులో ఈ టైగర్ 3 సినిమా కూడా ఉంది. ఈ సారి టైగర్ 3లో యాక్షన్ సన్నివేశాలు నెక్స్ట్ లెవల్లో ఉండాలని ముందుగానే భావించాం. ఇప్పటి వరకు నేను చేసిన సినిమాల్లో శారీరకంగా ఎక్కువ కష్టపడింది ఈ సినిమాకే. యాక్షన్ సన్నివేశాలు గొప్పగా ఉండాలని నా శాయశక్తులా కష్టపడ్డాను. నా పాత్ర ధైర్యంతో, సవాళ్లను ఎదుర్కొనేలా, బలంగా ముందుకు సాగేలా ఉంటుంది. ఈ జోయా పాత్రను స్క్రీన్ పై చూసేటప్పుడు ఆడియెన్స్ ఎలా రియాక్ట్ అవుతారో చూడాలని ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను" అన్నారు. మనీష్ శర్మ దర్శకత్వంలో ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దీపావళికి ఈ చిత్రం విడుదల కానుంది.

నేను ఆ పనినే చేస్తా

అనసూయ

'నేను రొటీన్ పాత్రలకు దూరంగా ఉంటా . ఈ మధ్యకాలం నాకు చక్కని పాత్రలు దక్కుతున్నాయి. చాలామంది నా బలం గ్లామర్ అనుకుంటారు. కొంతమంది అయితే ఆ గ్లామర్‌తో కనిపిస్తే తిడుతుంటారు. కానీ నేను మాత్రం నాకు నచ్చిందే చేస్తా" అని గ్లామర్ డాల్ అనసూయ భరద్వాజ్ అన్నారు. ఆమె కీలక పాత్ర పోషించిన చిత్రం 'ప్రేమ విమానం'. ఈ వెబ్ సినిమాను ఈ నెల 13న జీ 5లో రిలీజ్ చేయటానికి నిర్మాతలు సిద్ధమయ్యారు. అయితే ప్రేక్షకుల రిక్వెస్ట్ మేరకు ఓ రోజు ముందుగానే అంటే అక్టోబర్ 12నే జీ 5లో స్ట్రీమింగ్ కానుంది. సంగీత శోభన, శాన్వీ మేఘన హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రాన్ని అభిషేక్ నామా నిర్మించారు. సంతోష్ కాటా దర్శకత్వం వహించారు. తాజాగా ప్రీమియర్ షో అనంతరం అనసూయ భరద్వాజ్ మీడియాతో మాట్లాడారు. "కొన్నిసార్లు దర్శకులు చెప్పిన కథకు, తీసిన దాంట్లో తేడా ఉంటుంది. కానీ సంతోష్ మాత్రం ఏం చెప్పాడో.. ఎలా చెప్పాడో అదే తీశాడు. ఎక్కువ సెట్స్ వేయలేదు కానీ నేచురల్‌గా షూట్ చేశారు. నేను ప్రతిసారి కొత్తగా ఉండే కథలను ఎంచుకుంటూ వస్తాను. నా బలం గ్లామర్ అని కొంతమంది అంటారు. అదే గ్లామర్‌తో కనిపిస్తే కొందరు తిడతారు. ఎవరో ఏదో అన్నారని నా పని నేను మానుకోను. సినిమాలో అయినా నిజ జీవితంలో అయినా ఆనందంగా ఉండేందుకు నాకు నచ్చిన పాత్రలు, పనులే చేస్తాను. ఈ ప్రయాణంలో ఈ సినిమాతో ప్రేమలో పడిపోయాను.

అర్జున్‌రెడ్డికి పదింతలు రోమాన్స్‌తో మునిగిపోయిన రష్మిక, రణబీర్ కపూర్

బాలీవుడ్ లోనే కాదు, చాలామంది సినిమా ప్రేక్షకుల కళ్ళు అన్నీ ఈ 'యానిమల్' అనే సినిమా మీదే వున్నాయి. ఎందుకంటే ఈ సినిమాలో రణబీర్ కపూర్ కథానాయకుడు అయితే, ఇందులో నేషనల్ క్రష్ అని పేరు పొందిన రష్మిక మందన్న కథానాయిక. ఇవన్నీ కాకుండా దీనికి 'అర్జున్ రెడ్డి', 'కబీర్ సింగ్' ఫేమ్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా . ఈ సినిమా టీజర్ కొన్ని రోజుల క్రితం విడుదలైంది, అది వైరల్ అయింది కూడా, అందులో విషయం ఉందని అర్థం అయింది, అందుకని ఈ సినిమా కోసం అందరూ ఎదురు చూస్తున్నారు. ఈరోజు ఈ సినిమా నుండి ఒక పాటను విడుదల చేశారు. అయితే ఈ పాటని చూసాక, సందీప్ వంగా, ఈ 'యానిమల్' మొదట పోస్టర్ రణబీర్ లుక్ విడుదల చేసినప్పుడు ఎక్కువ హింస ఉండొచ్చు అని అనుకున్నారు. అయితే ఇప్పుడు ఈ పాటని చూసాక, సందీప్ ఈ సినిమాలో రొమాన్స్ కూడా చాలా ఎక్కువ పాళ్ళలో పెట్టినట్టుగా కనపడుతోంది. హిందీ పాట సన్నివేశంలో మధ్య మధ్యలో తెలుగు మాటలు కూడా పెట్టాడు సందీప్. రష్మిక మందన్న గీత అనే పాత్రలో కనపడనుంది, అయితే ఆమె తెలుగు అమ్మాయిగా సినిమాలో చేస్తోంది అని అర్థం అవుతోంది. సందీప్ రెడ్డి వంగా 'అర్జున్ రెడ్డి' సినిమా విజయ్ దేవరకొండతో చేసి దర్శకుడిగా సెన్సేషనల్ క్రియేట్ చేసాడు, అలాగే అదే సినిమాని హిందీలో 'కబీర్ సింగ్' పేరుతో షాహిద్ కపూర్‌తో చేసి అక్కడ కూడా అదే సెన్సేషన్ క్రియేట్ చేసుకున్నాడు. ఇప్పుడు 'యానిమల్' సినిమాతో మరో సెన్సేషన్ క్రియేట్ చెయ్యడానికి రెడీ అవుతున్నట్టుగా కనపడుతోంది. అందుకే ఇందులో 'అర్జున్ రెడ్డి' కన్నా ఓ పదింతలు ఎక్కువ రొమాన్స్, అలాగే దానికి తగ్గ వైలెన్స్ కూడా వుండబోతోంది అని అర్థం అవుతోంది. ఇందులో రష్మిక గీతాంజలి లేదా గీత పాత్రలో కనపడుతోంది అని అర్థం అవుతోంది. ఈ 'యానిమల్' సినిమా ఒక్క హిందీలోనే కాకుండా, దక్షిణాదిలో కూడా విడుదల చెయ్యడానికి చిత్ర నిర్వాహకులు భారీ ఎత్తున ప్లాన్ చేస్తున్నట్టుగా తెలిసింది. ఇప్పుడు ఈ పాటలో రణబీర్, రష్మికల లిప్ లాక్ సన్నివేశాలు, ముద్దులు ఓ రేంజ్ లో ఉన్నాయని నెటిజన్స్ అంటున్నారు. ఇక సినిమాలో ఇలాంటివి ఎన్ని పెట్టాడో అని కూడా సాంఘీక మాధ్యమంలో చర్చలు చేస్తున్నారు. రణబీర్ ని ఒక మాస్ అవతార్ లో సందీప్ చూపించనున్నాడు ఈ సినిమాలో, అలాగే ఈ సినిమా విడుదలైన టీజర్, పాటలో విజువల్స్ కూడా అదిరాయి. రణబీర్, రష్మికల వివాహం ఇంట్లో వాళ్ళకి నచ్చలేదేమో, అందుకే తాము ఎంతకూ తెగించామో చెప్పడం కోసం, కుటుంబ సభ్యుల ముందే లిప్ లాక్ ఇద్దరూ పెట్టుకోవటం, ఆ తరువాత విమానం లో రొమాన్స్, ఇక పాటంతా కూడా వాళ్ళిద్దరి ఇంటిమసి సన్నివేశాలతో సందీప్ వంగా కుర్రకారుకి ఏమి కావాలో అన్నీ మసాలాలు ఈ సినిమాలో బాగా దట్టించినట్టు కనపడుతోంది. ఈ సినిమాలో అనిల్ కపూర్, రణబీర్ కపూర్ తండ్రిగా, బాబీ డియోల్ విలన్‌గా కనిపించనున్నారు. '



ఒంటిమీద చైతన్య ఆనవాలు లేకుండా చేసిన సమంత

నటి సమంత తెలుగులో అంచెలు అంచెలుగా కష్టపడి పైకి ఎదిగిన నటి. ఆమెకి కష్టమంటే ఏంటో తెలుసు, అందుకే మనసులో ఏదీ దాచుకోకుండా తనకి ఏది చెప్పాలని అనిపించినా వెంటనే చెప్పేస్తుంది. అటువంటి సమంత ఒక్కోసారి సమాజంలో జరిగే సంఘటనలకు కూడా సాంఘీక మాధ్యమం ద్వారా స్పందిస్తూ ఉంటుంది. కెరీర్ లో ఎలా అయితే కష్టపడి అగ్ర స్థాయికి చేరుకుందో, సమంత వ్యక్తిగత జీవితంలో కూడా చాలా ఆటుపోట్లు వున్నాయి. అందులో ఒకటి ఆమె వైవాహిక జీవితం. అక్కినేని వంశానికి చెందిన నాగచైతన్యని వివాహం చేసుకొని అక్కినేని వారి కోడలు అయింది. అంతవరకు బాగానే వుంది. చైతన్య మీద వున్న ప్రేమకి చిహ్నంగా తన ఒంటిమీద ఒక పచ్చబొట్టు (టాట్టూ అని అంటారు కదా) కూడా వేయించుకుంది, అంటే ఎంతలా చైతన్యని ప్రేమించిందో ఆ పచ్చబొట్టు వేయించుకొని మరీ చెప్పింది. అయితే ఆ తరువాత ఇద్దరి మధ్య ఏవో విభేదాలు వచ్చి విడిపోవాలని అనుకున్నారు, విడిపోయారు. మరి సమంత వొంటి మీద ఆ పచ్చబొట్టు కూడా అలాగే ఉండిపోయింది. కానీ ఇప్పుడు ఆ ఆనవాలు కూడా ఎందుకు అని అనుకుందో ఏమిటో, సమంత ఆ పచ్చబొట్టుని కూడా తీయించేసింది. చైత్యన్యని అంటే అతని స్నేహితులూ, ఇంట్లో వాళ్ళూ 'చై' అని పిలుస్తూ అంటారు. అందుకే 'చై' అనే పేరుమీద పచ్చబొట్టు నడుము మీద వేయించుకుంది. అయితే మొన్న దుబాయ్ లో ఒక ఈవెంట్ కి హాజరయిన సమంత వంటి మీద ఆ 'చై' పచ్చబొట్టు మాయం అయిపొయింది. అంటే సమంత ఆ గుర్తు కూడా వద్దు అని తీయించేసుకుంది. ఎక్కడా కూడా చైతన్య ఆనవాలు ఇక లేకుండా పచ్చబొట్టు కూడా చెరిపించేసుకుంది.

దీనితో సమంత మరి ఇక ఈ జన్మలో చైతన్యని కలవదు అని అర్థం అయిపొయింది అని ఆమె అభిమానులు సాంఘీక మాధ్యమంలో అంటున్నారు. సమంత, చైతన్య మళ్ళీ కలుస్తారేమో అనే వార్తలు ఆమధ్య కొన్ని వచ్చాయి, కానీ సమంత ఇలా చైతన్య ఆనవాలు ఎక్కడా కనపడకుండా కూడా తీసెయ్యడంతో చైతన్యని కలిసే ప్రసక్తి లేదని చెప్పకనే చెప్పింది సమంత. అయితే మొత్తం నాలుగు చోట్ల సమంత పచ్చబొట్లు వేయించుకుంది, అందులో మూడు చైతన్యకి సంబంధించినవే అని ఇంతకు ముందు చాలా సార్లు చెప్పింది. అయితే ఇప్పుడు చై పేరుతో వున్న పచ్చబొట్టు తీయించేసింది. మరి మిగతావి కూడా తీయించేసినట్టేనా అని నెటిజన్స్ అడుగుతున్నారు.

మోక్షజ్ఞతో శ్రీ లీల పెళ్లి.. క్లారిటీ ఇచ్చిన టీమ్

హీరోయిన్ల పెళ్లి అనేది నెవర్ ఎండింగ్ గాసిప్ మెటీరియల్. నిజానికి గత కొన్నాళ్లుగా కీర్తి సురేశ్‌పై పెళ్లి పుకార్లు వస్తూనే ఉన్న సంగతి తెలిసిందే.

ఆమె ఇలాంటి పుకార్లను పదే పదే ఖండిస్తూ వచ్చినా ఎదో ఒక సమయంలో అవి మళ్ళీ పుట్టుకొస్తూనే ఉన్నాయి. ఇక ఇప్పుడు అత్యంత బిజీగా ఉన్న నటి శ్రీ లీలను ఈ గాసిప్ రాయుళ్లు టార్గెట్ చేశారు. సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణతో కలిసి శ్రీలీల 'భగవంత్ కేసరి' అనే సినిమా చేయగా అది రిలీజ్‌కు రెడీ అవుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఈ మధ్య ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ చేయగా ఆ ఈవెంట్ లో శ్రీలీలతో తాను హీరోగా నటిస్తానంటే మోక్షజ్ఞ గ్రౌండ్ ఫ్లోర్ బలిసిందా అని అడిగాడని బాలకృష్ణ కామెంట్ చేయడం హాట్ టాపిక్ అయింది. మరోపక్క భగవంత్ కేసరి టీంతో కలిసి బాలయ్య, శ్రీలీల ఉన్న ఫొటోలో బాలయ్య తనయుడు మోక్షజ్ఞ కూడా కనిపించడం దానికి తోడు శ్రీలీల పక్కనే మోక్ష ఉండడంతో వీళ్ళిద్దరికీ పెళ్లయిపోతున్నట్లు రూమర్లు పుట్టించేస్తున్నారు. ఈ వారం 13 సినిమాలు.. ఏమేం రిలీజ్ అవుతున్నాయంటే?

నిజానికి ఒక్క ఫొటోను చూసి పెళ్లి గురించి ఊహాగానాలు పుట్టించడం ఏమాత్రం అభినందనీయం కాదు. వాస్తవానికి మోక్షను త్వరలో హీరోగా పరిచయం చేసే ప్రయత్నాలు జరుగుతున్న క్రమంలో ఓ వైపు ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ మీద దృష్టిపెడుతూనే సినిమాల మేకింగ్ మీద కూడా అవగాహన పెంచుకుంటున్నాడు. ఈ క్రమంలోనే 'భగవంత్ కేసరి' టీంతో అసోసియేట్ అయిన క్రమంలో టీంతో కలిసి ఫొటోల్లో కనిపిస్తున్నాడు. ఆ మాత్రానికే శ్రీలీలను అతను పెళ్లి చేసుకోబోతున్నట్లు వార్తలు పుట్టించడం హాట్ టాపిక్ అయింది. ఈ వార్తల మీద శ్రీలీల టీమ్ స్పందించింది,

ఇలాంటి బాధ్యతారహిత జర్నలిజాన్ని చూసి శ్రీలీల ఆశ్చర్యపోయిందని పేర్కొంటూ ఒక నోట్ రిలీజ్ చేసి ఆమె ఈ వార్తలు ను తప్పు అని కొట్టిపారేసిందని వెల్లడించింది. బాలయ్య సినిమాలో శ్రీ లీల ఆయనకు కుమార్తెగా నటించగా అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ మూవీ అక్టోబర్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది.